TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 177 | ఎడిటర్ : ఎం. రమేష్ | మంగళవారం, మే 28, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

# ఎపిలోనూ ఎన్‌డిఎ పాలన ఏర్పాటు

- వచ్చేది మళ్లీ మోడీ ప్రభుత్వమే
- ఎండాకాలం ఎన్నికలకు ఇక ముగింపు పలుకుతాం
- జమిలి ఎన్నికలతో వరుస ఎన్నికలకు స్వస్తి
- కేంద్రహోంమంత్రి అమిత్ షా స్పష్టీకరణ



**న్యూఢిల్లీ,మే27(పీపుల్స్ మోటివేషన్):**

విభజన సందర్భంగా ఎపికి ఒనగూర్చే ప్రయోజనాల విషయంలో కేంద్రం ఓ రకంగా చేతులు ఎత్తేసిందనే చెప్పాలి. కానీ చాలానే చేశామని బిజెపి ప్రకటించుకుంది. పైగా విశాఖ ఉక్కును తెగనమ్మే ప్రయత్నం చేసింది. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి వైఫల్యాలు అనేకం. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నా ఒక్కటంటే ఒక్క మేలు చేయలేదు. అయినా ఎపిలో గణనీయంగా సీట్లు గెల్చుకో బోతన్నట్లు కేంద్రహోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా వచ్చేది ఎన్డీయే సర్కారేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన పార్టీలతో కలిసి భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తుందని సంపూర్ణ ధీమా వ్యక్తం చేశారు. ఏపీలో తాము దాదాపు 17 లోక్‌సభ స్థానాలను గెల్చుకుంటామనీ విశ్వాసం వ్యక్తం చేశారు. సార్వత్రిక సమరంలో దేశవ్యాప్తంగా 400కుపైగా సీట్లు సాధిస్తామన్నారు. దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సమయం వచ్చేసిందని షా అన్నారు. వాటితో ఎన్నికల వ్యయం దిగివస్తుందని పేర్కొన్నారు. మండే ఎండల్లో కాకుండా, మరేదైనా సమయంలో సార్వత్రిక ఎన్నికలను నిర్వహించడంపై కూడా దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్‌లలోనూ ఈ దఫా కమలదళం ప్రభుత్వాలను ఏర్పాటుచేస్తుందని జోస్యం చెప్పారు. ఓ ప్రముఖ వార్తాసంస్థతో ఆయన పలు అంశాలపై మాట్లాడుతూ ఎపిలో ఎన్‌డిఎ అధికారంలోకి వస్తుతందని అన్నారు. ఈసారి అధికారంలోకి వచ్చాక.. ఐదేళ్ల కాలంలో విస్తృత సంప్రదింపుల అనంతరం దేశవ్యాప్తంగా ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని తాము అమలు చేయనున్నట్లు షా చెప్పారు. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే కాకుండా, విపక్ష పార్టీల పాలనలోని రాష్ట్రాల్లోనూ ఈ దఫా తమకు మెరుగైన ఫలితాలు వస్తాయని షా ధీమాగా పేర్కొన్నారు. 147 సీట్లున్న ఒడిశా అసెంబ్లీలో కమలదళం 75 స్థానాలు గెల్చుకుంటుందని అంచనా వేశారు. ఆ రాష్ట్రంలో 16-17 ఎంపీ సీట్లను తమ ఖాతాలో వేసుకుంటామని జోస్యం చెప్పారు. ఆంధప్రదేశ్‌లో 17, పశ్చిమ బెంగాల్‌లో 24-32 లోక్‌సభ స్థానాలు ఎన్డీయేకు దక్కుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. యూసీసీని అమల్లోకి తీసుకురావాల్సిన బాధ్యతను రాజ్యాంగ నిర్మాతలు పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల భుజస్కంధాలపై ఉంచారని షా పేర్కొన్నారు. రాజ్యాంగ పరిషత్ నిర్దేశిరచిన మూలసూత్రాల్లో యూసీసీ కూడా ఉందని చెప్పారు. తమ సర్కారు మూడోసారి అధికారంలోకి వచ్చాక.. అన్ని వర్గాలతో సంప్రదింపులు జరిపి వచ్చే ఐదేళ్లలో దాన్ని అమల్లోకి తీసుకొస్తుందని స్పష్టం చేశారు. సాయుధ బలగాల్లో నియామకం కోసం మోదీ సర్కారు తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తుండటాన్ని షా తప్పుబట్టారు. అగ్నిపథ్ కంటే ఆకర్షణీయ పథకం యువతకు ఇంకొకటి ఉండదన్నారు. నాలుగేళ్ల సర్వీసు అనంతరం పదవీవిరమణ పొందే అగ్నివీర్‌లకు రిజర్వేషన్ కారణంగా కేంద్ర సాయుధ పోలీసు దళాల్లో ఉద్యోగావకాశాలు 7.5 రెట్లు అధికంగా ఉంటాయని తెలిపారు. అగ్నిపథ్‌ను సరిగా అర్థం చేసుకోకుండా.. దాన్ని రద్దు చేస్తామని హామీ ఇస్తున్న రాహుల్‌గాంధీని చూస్తుంటే జాలేస్తోందన్నారు. ఏకీకృత వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానాన్ని తీసుకొస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇస్తోందని షా తెలిపారు. ధనవంతులు ఉపయోగించే విలాస వస్తువులపై, పేదలు వాడే సరకులపై ఒకే పన్ను రేటును అమల్లోకి తీసుకురావడం ఎలా సముచితమని ప్రశ్నించారు. సార్వత్రిక ఎన్నికల్లో తామేమీ మతం ఆధారిత ప్రచారం చేయడం లేదని షా స్పష్టం చేశారు. ఒకవేళ ముస్లిం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడటం, ఆర్టికల్-370 రద్దును చూపుతూ ఓట్లు అడగడం, యూసీసీని అమలు చేస్తామని చెప్పడం మతం ఆధారిత ప్రచార కార్యకలాపాలే అయితే.. భాజపా అలాంటి ప్రచారం చేసిందని, ఇకముందూ కొనసాగిస్తుందని స్పష్టంచేశారు. ఈవీఎంలు, పోల్ డేటాకు సంబంధించి ఈసీపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తుండటాన్ని షా తప్పుబట్టారు. భాజపా ఓడిపోయిన తెలంగాణ, కర్నాటక హిమాచల్‌ప్రదేశ్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల్లోనూ ఇప్పుడు అనుసరించిన విధానాలనే ఈసీ అనుసరించిన సంగతిని గుర్తుచేశారు. ఓటమిని ముందుగానే గ్రహించి.. రాహుల్ వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకే పోలింగ్ విధానంపై కాంగ్రెస్ ప్రశ్నలు లేవనెత్తుతోందంటూ ఎద్దేవా చేశారు. దేశంలో నక్సలిజం సమస్య అంతమవుతుందని షా ఉద్ఘాటించారు. ఛత్తీస్‌గఢ్‌లోని కొన్ని ప్రాంతాల్లో తప్ప మరెక్కడా మావోయిస్టులు లేరని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఈసారి వేర్పాటువాదులు కూడా అత్యధికంగా ఓటింగ్‌లో పాల్గొన్నారని షా అన్నారు. అక్కడ పోలింగ్ ప్రశాంతంగా ముగియడం మోదీ ప్రభుత్వం సాధించిన విధానపరమైన విజయమని పేర్కొన్నారు.

## కౌంటింగ్ కోసం 20 కంపెనీల బలగాలు

- ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్‌కుమార్




**గుంటూరు,మే(పీపుల్స్ మోటివేషన్):**

పోలింగ్ అనంతరం జరిగిన అల్లర్లు, దాడులను దృష్టిలో ఉంచుకొని కౌంటింగ్ నాటికి రాష్ట్రానికి 20 కంపెనీల బలగాలను రప్పిస్తున్నట్లు ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్‌కుమార్ మీనా తెలిపారు. కౌంటింగ్ రోజు, ఆ తర్వాత కూడా ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. నాగార్జున యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను సోమవారం ఆయన పరిశీలించారు. మూడంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు భౌతికంగా రెండు పర్యాయాలు స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించే అవకాశం కల్పించినట్లు చెప్పారు. పల్నాడులో పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, కేవలం పోలింగ్ తర్వాత మాత్రమే అల్లర్లు జరిగాయని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా కౌంటింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

## గుంటూరు జిల్లాలో.. విషాదం

- లోన్‌యాప్ నిర్వాహకుల వేధింపులు..
- వేధింపులు తాళలేక విద్యార్థి ఆత్మహత్య

**గుంటూరు,మే27(పీపుల్స్ మోటివేషన్):**




ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులు తాళలేక ఓ ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. నదిలో విద్యార్థి మృతదేహం లభ్యం కావడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఇతర మీడియాలో వస్తున్న వార్తా కథనాలు ప్రకారం.. ఏపీలోని విజయవాడకు చెందిన వంశీ అనే విద్యార్థి ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్నాడు. అయితే, అతను ఇంట్లోవాళ్లకు తెలియకుండా లోన్ యాప్ లో రూ. 10 వేల రుణం తీసుకున్నాడు. ఆ లోన్ యాప్ నిర్వాహకులు రూ. లక్ష వరకు డబ్బులు చెల్లించాలంటూ అతడిని వేధించారని, దీంతో అతను ఆ విషయాన్ని ఇంట్లోవాళ్లకు చెప్పకుండా భయపడి ఈ నెల 25 న ఇంటి నుంచి వెళ్లిపోయాడని తెలుస్తోంది. అయితే, తాను చనిపోతున్నానంటూ కుటుంబ సభ్యులకు మెసేజ్ పెట్టాడు. ఆ మెసేజ్ చూసి ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు అతడికి ఫోన్ చేయగా అతడి ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో అతని కుటుంబ సభ్యులు రెండు రోజులుగా అతని ఆచూకీ కోసం గాలించారు. ఈ క్రమంలో గుంటూరు జిల్లా తాడేపల్లిలోని కృష్ణా నది వద్ద అతడి మొబైల్ ఫోన్, చెప్పులు, బైక్ కనిపించాయి. అనుమానంలో నదిలో గాలింపు చేపట్టగా అతడి మృతదేహాన్ని గుర్తించారు. తండ్రి ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు మృతదేహాన్ని బయటకు తీశారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## బంగ్లాలో తీరం దాటిని రీమాల్ తుఫాన్

- ఈదురుగాలులతో బంగ్లాదేశ్ అతలాకుతలం
- తెలుగు రాష్ట్రాల్లోనూ విపరీతంగా ఈదురుగాల వర్షం
- మొత్తం 15మంది చనిపోయి ఉంటారని అంచనా

2



## ధూమ్‌ధామ్‌గా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

- ట్యాంక్‌బండ్‌పై వినూత్నరీతిలో కార్నివాల్
- ఫుడ్‌కోర్టులు, లేజర్ షోలు..హస్తకళా ప్రదర్శనలు
- అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సిఎస్ శాంతికుమారి

2



## తిరుపతిలో ఘోర రోడ్డు ప్రమాదం

అదుపు తప్పి డివైడర్‌ని ఢీ కొట్టిన కారు

కారులో ప్రయాణిస్తున్న నలుగురు మృతి

**తిరుపతి,మే27(పీపుల్స్ మోటివేషన్):** తిరుపతిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నలుగురు స్పాట్‌లో మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. తిరుపతిలో సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చంద్రగిరి మండలంలోని పూతలపట్టు-నాయుడుపేట నేషనల్ హైవేపై వేగంగా వెళ్తున్న కారు అదుపు తప్పింది. కారు బలంగా డివైడర్‌ని ఢీ కొట్టింది. కారు వేగానికి ముందు పార్టు నుజ్జునుజ్జు అయ్యింది. ట్రావెల్ సమయంలో కారులో ఆరుగురు వ్యక్తులున్నారు. స్పాట్‌లో నలుగురు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. కారులో నెల్లూరు నుంచి వేలూరుకు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును చూసి షాకయ్యారు. మృతులంతా నెల్లూరు జిల్లాకి చెందినవారు. గాయపడినవారిని తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ నిద్రమత్తులో ఉండడం, అతివేగంగా వెళ్లడం ఈ ప్రమాదానికి కారణంగా చెబుతున్నారు పోలీసులు. నెల్లూరు నుంచి వేలూరులో ఉన్న సీఎంసీలో ట్రీట్‌మెంటు కోసం ఆయా వ్యక్తులు వెళ్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## ఎన్డీయే కూటమిదే గెలుపు..!

**పవన్ కళ్యాణ్ ఆశించిన ఫలితం రాబోతుంది**

**మాజీ మంత్రి, జనసేన నేత కొణతాల రామకృష్ణ**

**విజయనగరం,మే27(పీపుల్స్ మోటివేషన్):**

విజయనగరం ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారిని మాజీ మంత్రి, జనసేన నేత కొణతాల రామకృష్ణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కొణతాల మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ ఆశించిన ఫలితం రాబోతుంది.. పరిపాలన దక్షత కలిగిన చంద్రబాబు ముఖ్యమంత్రి కాబోతున్నారని పేర్కొన్నారు. బీజేపీ, టీడీపీనీ కలపడంతో జనసేన సఫలీ కృతమైంది.. దానికి లోకసత్తా పార్టీ కూడా సంపూర్ణ మద్దతు ప్రకటించినందుకు.. జయ ప్రకాశ్ నారాయణకు ధన్యవాదాలు చెప్పుకొచ్చారు. ఇక, ఉత్తరాంధ్రకు సంబంధించి చాలా సమస్యలు ఉన్నాయి.. ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిగా పెండింగ్ లో ఉన్నాయి.. వెనుకబడిన ప్రాంతం, వలసలు ఎక్కువగా ఉన్న ప్రాంతం ఈ ఉత్తరాంధ్ర.. ఆదాయం తక్కువుగా ఉన్న ప్రాంతం.. ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధించాలంటే ప్రతి ఎకరాకు నీరు రావాలంటే.. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావాలి అని కొణతాల రామకృష్ణ వెల్లడించారు.ఇక, గత ఐదేళ్లలో ఉత్తరాంధ్ర పూర్తిగా వెనుకబడింది అని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ తెలిపారు. వంశధార, సుజల స్రవంతి ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నాయి.. తండ్రి మొదలు పెట్టిన ప్రాజెక్టులైనా.. కనీసం కొడుగుకుగా కూడా పూర్తి చేయలేకపోయాడు.. ఇది చాలా దురదృష్టకరం.. పోలవరం కూడా పెండింగ్ లోనే ఉంది. ఆ్రలెడీ కట్టిన కాఫర్ డాం డ్యామేజ్ అయింది.. నిర్వాసితులకు కూడా డబ్బులు చెల్లించలేదు.. ప్రాజెక్టుల విషయంలో బడ్జెట్ లో ఒక లెక్కలు.. ఖర్చుపెట్టినవి ఒక లెక్కలు అని ఆయన వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయాన్ని చిన్న చూపు చూశారు.. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత అత్యధిక ప్రాధాన్యత ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఇవ్వాలని కోరుతున్నాం.. ప్రజలు మంచి తీర్పు ఇవ్వబోతున్నారు.. మంచి రోజులు వస్తున్నాయని కొణతాల పేర్కొన్నారు.కాగా, మోడీ సహకారంతో మన ప్రాంతాన్ని, అంధ్రా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోబోతున్నామని కొణతాల రామకృష్ణ చెప్పుకొచ్చారు. పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు జరగాలనీ కోరుతున్నాం.. వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి అన్నది ఎజెండాలో లేకుండా పోయింది.. ప్రభుత్వ డబ్బును ఇష్టానుసారంగా ఖర్చు పెట్టారు.. రాష్ట్రం విడిపోయినప్పుడు ఎంత నష్టపోయామో.. అంతకు వంద రేట్లు ఈ ఐదేళ్లలో నష్టపోయాం.. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే అభివృద్ధి లేదు.. ఇంకా వేరే జిల్లాలో ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అని ఆరోపించారు. కేప్టిల్ ఇన్వెస్ట్మెంట్ పది శాతం పైనే ఉండాలి.. కానీ ఆరు శాతం మించలేదు.. జ్యూట్ మిల్లులు సైతం కనుమరుగై పోయాయి.. ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలు అనేవి ప్రభుత్వ విధానాలపైన ఆధారపడి ఉంటాయి.. ఈ ప్రభుత్వంలో పదిసార్లకు పైనే విద్యుత్ చార్జీలు పెంచారు.. దీంతో అవి కూడా నష్టాల్లో ఉన్నాయి.. పాలన మొదలు పెట్టడమే విధ్వంసంతో పెట్టారని మాజీమంత్రి కొణతాల రామకృష్ణ ఆరోపణలు చేశారు.

## వ్యవసాయ శాఖ అధికారుల చేతివాటం!!

**రైతులను నట్టేట ముంచిన అధికారులు**

**నష్టపరిహారం సొమ్ము కాజేశారని అన్నదాతల ఆరోపణ**

**కృష్ణా జిల్లా పెడన నియోజకవర్గం రైతుల ఆవేదన**

**పెడన,మే27(పీపుల్స్ మోటివేషన్):**

వ్యవసాయ శాఖ అధికారులు తమ చేతివాటం చూయించారు. రైతుల ఖాతాల్లో జమకావాల్సిన పంట నష్టం సొమ్మును దారిమళ్లించారు. నకిలీ ఖాతాల్లో జమ చేసుకుని కాజేశారు. ఈ విషయం కాస్త రైతులకు తెలియడంతో ఆందోళనకు దిగారు. ఈ ఉదాంతం కృష్ణా జిల్లాలో చోటుచేసుకుంది. అసలేం జరిగిందంటే.. తమను అధికారులు నట్టేట ముంచేశారని కృష్ణా జిల్లా పెడన నియోజకవర్గం రైతులను వాపోయారు. గత వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు తమ ఖాతాలో జమ అవ్వవలసిన నష్టపరిహారం సొమ్మును గోల్మాల్ చేశారంటూ అగ్రికల్చర్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు.గత వర్షాలకు పంట నష్టపోయిన రైతుల ఖాతాలో ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించింది. పెడన మండలం మార్కెట్ యాడ్ లో ఉన్న వ్యవసాయ శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ యార్లగడ్డ నాగ మల్లేశ్వరావు ఆ డబ్బులు కాజేశారన్న ఆరోపణలున్నాయి. అతడు తన బంధువులు స్నేహితులు తదితర సాయాంతో ఆధార్ కార్డులు బ్యాంక్ అకౌంట్లు జిరాక్స్ లు తీసుకొని.. రైతులకు పడవలసిన నష్టపరిహారం ఫేక్ అకౌంట్ లో పడేవిధంగా ఏర్పాటు చేసుకున్నారు. దీనికి గల కారణం ఆ శాఖ చెందిన అగ్రికల్చర్ అధికారి ఏఓ ప్రమేయం ఉందనే ఆరోపణలు వస్తున్నాయి. కొంతమంది రైతులు ఏవో వద్ద శ్రీనివాసరావు వద్ద ఆందోళనకు దిగారు. చిన్న సన్న కారు రైతులకు వారి నష్టపరిహారం ఎకరానికి రూ.? 6000 పడగా%ొ%కొంతమందికి ఎనిమిది వేల రూపాయలు కూడా జమయ్యాయి. మరి కొంతమంది రైతులకు రూ.32 వేల నుంచి లక్ష రూపాయల వరకు కూడా వారి ఖాతాలో పడినట్లు సమాచారం. అసలు పొలం లేని వారికి ఖాతాలో ఎలా వచ్చాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

# బంగ్లాలో తీరం దాటిని రీమాల్ తుఫాన్

- **ఈదురుగాలులతో బంగ్లాదేశ్ అతలాకుతలం**
- **తెలుగు రాష్ట్రాల్లోనూ విపరీతంగా ఈదురుగాల వర్షం**
- **మొత్తం 15మంది చనిపోయి ఉంటారని అంచనా**

**కోల్‌కతా/విశాఖపట్టణం,మే27(పీపుల్స్ మోటివేషన్):**

తీవ్ర తుఫానుగా బలపడిన 'రెమాల్' పశ్చిమబెంగాల్‌లోని సాగర్ ఐలాండ్స్, బంగ్లాదేశ్‌లోని మంగ్లా పోర్టు సమీపంలోని ఖేపుపుర మధ్య ఆదివారం అర్ధరాత్రి సమయంలో తీరం దాటుతుందని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) అంచనా వేసింది. తీరం దాటే సమయంలో గంటలకు 120-135 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు రెమాల్ ఆదివారం రాత్రి బంగ్లాదేశాన్ని తీరాన్ని తాకిందని, బెంగాల్ తీరాన్ని దాటే పక్రియను ప్రారంభించిందని అక్కడి అధికారులు వెల్లడించారు. స్థానిక కాలమానం ప్రకారం అర్ధరాత్రి 12.00-1.00 మధ్య తీరాన్ని దాటిందని, ఆ తర్వాత రెమాల్ తుఫాన్ బలహీనపడుతుందని తెలిపారు. పశ్చిమబెంగాల్ తీర ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. లక్ష మందికి పైగా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కోల్‌కతా ఎయిర్‌పోర్టు అధికారులు ఆదివారం మధ్యాహ్నం నుంచి 21 గంటల పాటు విమాన సర్వీసులను రద్దు చేశారు. తుఫాన్ నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో 8 లక్షల మందికి పైగా ప్రజలను అక్కడి అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తుఫాను ప్రభావంతో ఒడిశా, బెంగాల్, ఈశాన్య రాష్ట్రాల్లో మంగళవారం వరకు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలుగు రాష్ట్రాలపై రీమల్ తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంది. ఓ వైపు ఉష్ణోగ్రతలు ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే అంతలోనే వాతావరణం మారిపోతుంది. తెలంగాణలో గంటకు 50 కిలోమీటర్ల వేగంతో వీచే గాలులు బీభత్సం సృష్టించాయి. ఈదురుగాలుల ధాటికి ప్రజలు ప్రజలు చిగురుటాకులా వణికిపోయారు. తుఫాన్ ప్రభావంతో పలు జిల్లాల్లో 15 మంది వరకు చనిపోయారు. భారీగా భారీ ఆస్తి నష్టాన్ని మిగిల్చింది. నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు కొమ్ముగుట్టలో వర్షం ధాటికి నిర్మాణంలో ఉన్న రేకుల షెడ్డు గోడ కూలిపోయింది. ఈ ఘటనలో గ్రామానికి చెందిన మల్లేష్ (38), అతని కుమార్తె అనూష (11), పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లికి చెందిన కూలీలు చెన్నమ్మ (37) రాములు(40) అక్కడికక్కడే మృతి చెందారు. మేడ్చల్ జిల్లా తిమ్మాయిపల్లిలో చెట్టుకొమ్మలు విరిగిపడి యాదాద్రి జిల్లా బొమ్మలరామారంనకు చెందిన నాగిరెడ్డి రామిరెడ్డి, ధనంజయ్య దుర్మరణం చెందారు. ములుగు మండలం క్షీరాసాగర్‌లో గోడ కూలి ఇద్దరు మరణించారు. ఈదురుగాలుల ధాటికి కోళ్లఫారం గోడ కూలడంతో గణపురం గ్రామానికి చెందిన గంగ గౌరీశంకర్ (30), చంద్రాయణగుట్టకు చెందిన భాగ్య(40) చుట్టాల వద్దకు వచ్చి మృత్యువాత పడ్డారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. నాగర్‌కర్నూల్ సమీపంలోని మంతటి చౌరస్తా దగ్గర షెడ్డుపై నుంచి సిమెంటు ఇటుకలు పడి వికారాబాద్ జిల్లా బషీర్‌బాద్ మండలం నల్లవెల్లి గ్రామానికి చెందిన వేణు (34) మృతి చెందాడు. అలాగే నాగర్ కర్నూల్ జిల్లాలో ఇద్దరు రైతులు మృత్యువాత పడ్డారు. బిజినేపల్లి మండలం నంది ఒడ్డెమాన్‌లో రైతు అంజన్‌రెడ్డి (49), తిమ్మాజీపేట మండలం మారేపల్లిలో రైతు కుమ్మరి వెంకటయ్య (55) పొలంలో పనిచేస్తుండగా పిడుగుపాటుకు గురయ్యారు. తెలకపల్లికి చెందిన దండు లక్ష్మణ్ (12) పిడుగుపాటుతో అక్కడికక్కడే మృతి చెందాడు. హైదరాబాద్ శివారు హయత్‌నగర్, వనస్థలిపురం, బీఎన్‌రెడ్డి నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచాయి. వనస్థలిపురం గణేష్ ఆలయం రోడ్డులో భారీ చెట్టు కూలిపోవడంతో ట్రాఫిక్ జాం అయ్యింది. పలు కార్లు దెబ్బతిన్నాయి. హయత్‌నగర్-1 డిపోలో చెట్టు విరిగి పడడంతో బస్సు ధ్వంసమైంది. అర్ధరాత్రి వరకు విద్యుత్ లేక చాలా కాలనీల్లో జనం అల్లాడిపోయారు. రాయదుర్గం, గచ్చిబౌలి, టీఎన్‌జీవో కాలనీ, గౌరవెలి ప్రాంతాల్లో విద్యుత్ తీగలపై చెట్లు విరిగిపడ్డాయి. వర్షం ధాటికి ఐకియా, బయో డైవర్సిటీ, కొండాపూర్ సర్కిల్, గచ్చిబౌలి ఔటర్ సర్కిల్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జాం ఏర్పడింది. రీమల్ తుఫాన్ దాటికి తెలంగాణలో వర్షాలు కురవగా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పగటి ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలు ఉక్కపోతతో అల్లాడిపోయారు. సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు ఎక్కువగా నమోదవుతాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. పలుచోట్ల వడగాడ్పులు వీచే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ హెచ్చరించారు. తీవ్ర తుఫాన్ ప్రభావంతో ఏపీలోని ప్రధాన ఓడరేవుల్లో ఆదివారం రెండవ నంబరు భద్రతా సూచిక ఎగురవేశారు. పలు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. ఉప్పాడ బీచ్ రోడ్డు నుంచి కాకినాడ వెళ్లే వివిధ వాహనాల రాకపోకలను కొత్తపల్లి మండల పోలీసులు ఆపేశారు. గోర్స, పండూరు, పిఠాపురం మీదుగా కాకినాడ చేరుకోవాలని సూచించారు.

## ధూమ్‌ధామ్‌గా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

- **ట్యాంక్‌బండ్‌పై వినూత్నరీతిలో కార్నివాల్**
- **ఫుడ్‌కోర్టులు, లేజర్ షోలు..హస్తకళా ప్రదర్శనలు**
- **అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సిఎస్ శాంతికుమారి**

**హైదరాబాద్,మే(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ దశాబ్ది అవతరణోత్సవాలను ధూమ్ ధామ్‌గా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేయబోతున్నారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. జూన్ 2న ఉదయం గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధన అమరవీరులకు సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించనున్నారని, అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ ఏర్పాట్లపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. డీజీపీ రవిగుప్తా, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు దాన కిషోర్, శైలజా రామయ్యర్, శ్రీనివాస రాజు, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు తదితర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో జూన్ 2న ఉదయం రాష్ట్ర గీతాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించడంతో పాటు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నట్లు పేర్కొన్నారు. ట్యాంక్ బండ్‌పై సాయంత్రం 7గంటల నుంచి రాత్రి 9గంటల వరకు రాష్ట్రంలోని అన్ని కళారూపాలతో పెద్దఎత్తున కార్నివాల్ నిర్వహించనున్నట్టు సీఎస్ వివరించారు. శిక్షణ పొందుతున్న 5000మంది పోలీస్ అధికారులు బ్యాండ్ ప్రదర్శన ఇవ్వనున్నారని చెప్పారు. ట్యాంక్ బండ్‌పై దాదాపు 80స్టాళ్లను ఏర్పాటు చేసి హస్త కళలు, చేనేత, స్వయం సహాయక బృందాలు తయారు చేసిన పలు వస్తువులలతోపాటు నగరంలోని పేరొందిన హోటళ్లచే ఫుడ్‌స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పిల్లల కోసం పలు క్రీడలతో కూడిన వినోదశాలలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం ఆకర్షణీయమైన బాణసంచా ప్రదర్శన, లేజర్ షో ఉంటుందన్నారు. ట్యాంక్ బండ్‌పై పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశమున్నందున వారికి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సమీక్షలో సంబంధిత అధికారులను ఆదేశించారు.

## అక్రమంగా ఇసుక రవాణా



**శ్రీరంగాపూర్ /వనపర్తి,మే 27 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని పాత నగరాల గ్రామంలో మధ్యాహ్నం 1:00 సమయంలో వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలియజేశారు.



# తెలంగాణపై తుఫాన్ ప్రభావం!!

**ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం**

**పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ**

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి**

**హైదరాబాద్,మే27(పీపుల్స్ మోటివేషన్):**

తుఫాన్ ప్రభావంతో తెలంగాణలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలోని పలు జిల్లాలకుఎల్లో అలెర్ట్ జారీ చేసింది ఐఎండీ.. ఈరోజు సాయంత్రం హైదరాబాద్ తో పాటు పలు జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావారణ శాఖ వెల్లడించింది. రెమాల్ తుఫాన్ ప్రభావంతో తెలంగాణలో బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయి. మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. వాయుగుండంగా మారి తీవ్ర తుఫాన్ గా మారింది.. నిన్న సాగర్ ఐలాండ్ వద్ద తుఫాన్ తీరం దాటింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి, మెదక్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, సూర్యాపేట్, నల్గొండ, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్, భద్రాది కొత్తగూడెం జిల్లాలకు నేడు వర్ష కురిసే అవకాశం ఉంది. 40-50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. రేపు.. ఎల్లుండి రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉంటే.. ఆదివారం తెలంగాణలో రెమాల్ తుఫాన్ బీభత్సం సృష్టించింది. హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. ముఖ్యంగా పలు ప్రాంతాల్లో బలమైన గాలులు వీచాయి. దీంతో పలుచోట్ల ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. భారీ వృక్షాలు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, నాగర్ కర్నూల్, నిజామాబాద్, ఆదిలాబాద్, కలిపి నల్గొండ, సిద్ధిపేట, వికారాబాద్ తదితర జిల్లాల్లో గాలివాన కురిసింది. వేర్వేరు ఘటనల్లో మొత్తం 14 మంది చనిపోయారు. దీంతో మృతుల కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. వర్షాలు, ఈదురుగాలులకు రాష్ట్రంలో 14 మంది మృతి చెందారు. నాగర్ కర్నూలు జిల్లాలో 8 మంది మృతి చెందగా.. శామీర్ పేటలో చెట్టు విరిగిపడి ఇద్దరు మృతి చెందారు. మియాపూర్ లో గొడ కూలి మూడేళ్ల బాలుడు, సిద్ధిపేట జిల్లా క్షీరసాగరలో ఇద్దరు మృతి చెందారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । మే । 28 । 2024




# నాయకుల్లో సర్వేలు గుబులు..!

- ప్రజల నాడీ పసిగట్టలేని.. సర్వేలు!
- సర్వేల పేరుతో వారి ఉనికిని కాపాడుకునేందుకు ప్రయత్నం!
- గెలుపు ధీమాతో ఇరుపార్టీలు..!
- కర్నూల్ జిల్లాలో కూటమికి ఆరు, వైకాపాకు ఎనిమిది సీట్లు అంటున్న విశ్లేషకులు!

**డోన్, మే 27 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎన్నికల సర్వేల పేరుతో నిర్వహించిన సర్వేల్లో.. ఏ పార్టీ గెలుస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది.. సర్వేల పేరుతో ఆయా సంస్థల ఉనికిని కాపాడుకునేందుకు వైకాపా పార్టీకి కొన్ని,, కూటమికి ఇన్నియని, వారికి వారి అంచనాలు వేస్తూ.. సర్వేలో చెప్పడంతో ప్రాథమిక స్థాయిలో ప్రజలు ఎటువైపు ఉన్నారో తెలియని పరిస్థితి నెలకొంది. ఇటువంటి పరిస్థితుల్లో ఇరుపార్టీలు డోలాయమాన పరిస్థితులు కొట్టుమిట్టాడుతున్నాయి. కొన్ని సర్వేలు వైకాపా పార్టీ అధికారంలోకి వస్తుందని, మరికొన్ని సర్వేలైతే కూటమి అధికారంలోకి వస్తుందని చెప్పడంతో స్థానిక నాయకులు వారి అంచనాలను బట్టి సర్వేలకు సరిపోల్చలేకపోవడంతో ఏది నిజమో.. తెలియని పరిస్థితి నాయకుల్లో నెలకొంది. ఒకవైపు ప్రజలు. అభిప్రాయాలు.. మరోవైపు సర్వేల అభిప్రాయాలు పొంతన లేకపోవడంతో విజయం ఎవరిని వరిస్తుందో తెలియని పరిస్థితి...! రాష్ట్రంలోనే పరిస్థితి ఈ విధంగా ఉంటే... కర్నూల్ విషయానికొస్తే ఈ సర్వేలు మరీ భయపెడుతున్నాయి. కొన్ని న్యూస్ ఛానలైతే తప్పుకు దొరక్కుండా 50-50 ఛాన్స్ అంటూ చేతులు దులుపుకుంటున్నారు. మరికొన్ని సర్వేలైతే అధికార పార్టీకి అనుకూలంగా, కూటమికి అనుకూలంగా ఎవరికి వారే ఇష్టం వచ్చిన అంకెలు చెప్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 14 నియోజకవర్గాలున్నప్పటికీ సర్వేలు ప్రకారం మొదట్లో తెలుగుదేశం పార్టీకి ఎక్కువ స్థానాలు వస్తాయని అనుకున్నప్పటికీ ఓటు సర్వేలను బట్టి ప్రజల నాడీని తెలుసుకున్న కార్యకర్తలు తప్పుడు అంచనాకు వస్తున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో మాదిరిగా విజయాలు ఉండవని.. ఈసారి గ్రామీణ స్థాయిలో ఓటు బ్యాంకు టీడీపీ కి అనుకూలంగా ఉందని అయితే ఉద్యోగులు.. యువత కూటమి వైపు అనుకూలంగా కనిపిస్తున్నాయని, అందువల్ల పోటీ పూర్తి స్థాయిలో ఉంటుందని విశ్లేషకుల అభిప్రాయం.! ఇక డోన్ నియోజకవర్గానికి వస్తే గతంలో మాదిరిగా బుగ్గన విజయం సులువు అనుకున్నప్పటికీ... అనుహ్యారీతి లో టీడీపీ కి బుగ్గన కి పోటీగా కోట్ల ని పార్టీ ప్రస్థానంలోకి తీసుకురావడం.. మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాత మ్మ అందర్నీ కలుపుకుంటూ పోటీని తీవ్రతరం చేశారు. ఈ పరిస్థితుల్లో ఇద్దరు విజయాలు కూడా అంత ఈజీ కాదు అయితే ప్రజల అభిప్రాయాలను బట్టి కోట్ల కు కాస్తంత మెరుగనిపిస్తుంది. అరకొర ఆధిపత్యంతో విజయం సాధించవచ్చునని కొందరి అభిప్రాయం.. నియోజకవర్గాల పరిస్థితి ఇంచుమించుగా... ఇక కర్నూల్,బనగానపల్లె, ఆళ్లగడ్డ, శ్రీశైలం నియోజకవర్గం వస్తే ఏకపక్షంగా తెలుగుదేశం గెలుస్తుందని ప్రజలు బాహాటంగానే చెప్తున్నారు. కూడా తెలుగుదేశం పార్టీ తన ఆధిపత్యపోరుని కొనసాగిస్తూ ఓటు బ్యాంకులో పైచేయి అనిపించుకున్నారు. అయినప్పటికి ఓటు ఊహించిన విధంగా ఓటింగ్ శాతంపెరగడంతో నాయకుల్లో గుబులు ప్రారంభమైనది. అలాగే విషయానికొస్తే గెలుపు ఈజీ అనుకున్నప్పటికీ తమదైన శైలిలో ఓట్లు తిప్పుకునే పరిస్థితి రావడంతో గెలుపు కూడా అంత ఈజీ కాదు.! ఆదోని విషయానికొస్తే బీజేపీ అభ్యర్థి వైకాపా పార్టీకి గట్టి పోటీ ఇచ్చినప్పటికీ మళ్లీ వైస్సార్సీపీ కి ఎక్కువ అవకాశాలున్నాయని స్థానికులు అంటున్నారు. ఆలూరు విషయానికొస్తే కులం కార్డు పని చేసినట్టు కనిపిస్తుంది. దీంతో ఓటు బ్యాంకు కొంత గల్లంతయింది. అందువల్ల విజయం ఈజీగా కనిపించడం లేదు. ఇక ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గం వస్తే వైస్సార్సీపీ కి దాదాపు ఖరారు అయినట్టుగా విశ్లేషకులు అంటున్నారు.. ఏ కోసాను కూడా అవకాశాలు లేకపోవడంతో చివరి నిమిషంలో చేతులెత్తేసినట్టు కార్యకర్తలు అంటున్నారు. ఈ విధంగా నియోజకవర్గ పరిస్థితి ఉంటే సర్వేల పేరుతో నాయకుల వద్ద మెహర్బానీకి తప్పుడు సర్వేలు ఇవ్వడం.. ఎవరిని నమ్మాలో.. ఎవర్ని నమ్మకూడదో.. నాయకులకు తెలియని పరిస్థితి.. మరి పరిస్థితులు ఎలా ఉంటాయో ఎన్నికల రిజల్ట్స్ వరకు వేచి చూడాలి. మరెన్ని రాజకీయ వార్తా విశ్లేషణ కథనాలతో మళ్ళీ కలుద్దాం

# ప్రజావాణిలో మొత్తం 11 ఫిర్యాదులు

- ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుంది
- ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరిస్తాం
- జిల్లా ఎస్పీ కే రక్షితమూర్తి

**వనపర్తి బ్యూరో, మే 27 (పీపుల్స్ మోటివేషన్):-**

వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి శాంతిభద్రతల పరిరక్షణ లో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి శ్రీమతి రక్షిత కె మూర్తి,ఐపిఎస్ అన్నారు.సోమవారం వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్.పి శ్రీమతి రక్షిత కె మూర్తి, ఐపీఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడం జరిగినది.సోమవారం జిల్లా నలుమూలల నుండి మొత్తం 11 ఫిర్యాది దారులు రావడం జరిగినది. భూ ఫిర్యాదులు 04 పరస్పర గొడవలు 04 భార్య భర్తల ఫిర్యాదులు 03. అందాయి.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి




- ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారంమే బిల్లులు ఇవ్వాలి
- ప్రభుత్వ అనుమతి కంటే ఎక్కువ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు
- అక్రమ ఇసుక తరలింపు పై రెవెన్యూ అధికారులు ఇసుక రవాణాను అరికట్టాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్

**వనపర్తి బ్యూరో, మే 27 (పీపుల్స్ మోటివేషన్):-**

వనపర్తి జిల్లా గృహ నిర్మాణాలకు, ప్రభుత్వ పనులకు నాణ్యమైన ఇసుకను అందుబాటులో ఉంచే విధంగా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఐ.డి. ఒ.సి. కాన్ఫరెన్స్ హాల్లో మన ఇసుక వాహనం పై జిల్లాస్థాయి కమిటీతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో ఇసుక మాఫియా లేకుండా చేసేందుకు పంచాయతీ సెక్రటరీ నుండి అనుమతి పొందిన గృహ నిర్మాణాలకు, ఇంజనీరింగ్ అధికారుల ఆధ్వర్యంలో జరుగుచున్న ప్రభుత్వ నిర్మాణ పనులకు నాణ్యమైన ఇసుకను ప్రభుత్వ ధరకు సరఫరా చేసేవిధంగా తహశీల్దార్లు వే బిల్లు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు.స్థానిక అవసరాలకు ఇసుకను ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం వే బిల్లులు ఇవ్వాలని,అనుమతి కంటే ఎక్కువ ఇసుక తరలిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇంజనీరింగ్ శాఖలకు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ఎంత మేరకు ఇసుక అవసరం ఉందో జిల్లా యంత్రాంగానికి దరఖాస్తు చేసుకోవాలని అధికారులను సూచించారు.అక్రమ ఇసుక తరలింపు పై రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్,ఏ.డి.మైన్స్ పి. శ్రీనివాస్,తహసిల్దార్ కిషన్ నాయక్, జూమ్ యాప్ ద్వారా తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్తివిత్తనాలతో జాగ్రత్త

**ఆదిలాబాద్,మే(పీపుల్స్ మోటివేషన్):**

నకిలీ విత్తనాలతో అప్రమత్తంగా ఉండాలని మావల మండల వ్యవసాయ విస్తరణ అధికారి గంగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బట్టిసావర్గం గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. కొందరు అక్రమార్కులు మార్కెట్లో నకిలీ విత్తనాలు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్నారని చెప్పారు. రైతులు విత్తనాలు కొనే ముందు హాల్ మార్క్ చూడాలని, సరైనవే అని నిర్ధారించుకున్న తర్వాతే కొనుగోలు చేయాలని సూచించారు. తప్పనిసరిగా రశీదు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు అని అనుమానం వస్తే వెంటనే వ్యవసాయ అధికారులు, పోలీసులకు సమాచారమివ్వాలని కోరారు.

# ఫోన్ పే చేస్తేనే మద్యం!



**ప్యాపిలి, మే 27 (పీపుల్స్ మోటివేషన్):-**




ప్రభుత్వ వైన్ షాపులు వద్ద మందుబాబులు గగ్గోలు పెడుతున్నారు. ఇన్నాళ్లు డబ్బులు ఇస్తేనే మద్యం విక్రయించే విధానానికి ప్రభుత్వం చరమగీతం పలికింది. తాజాగా ఫోన్పే చేస్తేనే మద్యం ఇస్తామని వైన్షాప్ నిర్వాహకులు చెప్పడంతో మందుబాబుల్లో గందరగోళం ఏర్పడింది. చాలామంది మందుబాబులకు స్మార్ట్ఫోన్లు, వాటిల్లో ఫోన్పే సౌకర్యం లేదు. దీంతో వారికి ప్రభుత్వం మద్యం దుకాణాల్లో మందు దొరకని పరిస్థితి ఏర్పడింది. ఎప్పటిలాగానే తాము డబ్బులు ఇస్తే మద్యం ఇవ్వకపోవడంతో వైషాపుల్లోని సిబ్బందితో మందుబాబులు వాగ్వివాదానికి దిగుతున్నారు. సాయంకాలం పని పూర్తి చేసుకుని, శరీర కష్టం నుంచి ఉపశమనానికి మద్యం తాగే అలవాటున్న వారంతా, క్వార్టర్ మందు కోసం క్యూలైన్లో నిలబడితే, లేనిపోని నిబంధనలు పెట్టి మందు లేదనేసరికి వారంతా చిర్రెత్తిపోతున్నారు. ఫోన్పే కొట్టు, మద్యం బాటిల్ పట్టు అంటూప్రభుత్వం వారి మద్యం దుకాణకొత్త విధానాన్ని మద్యం దుకాణాలు సిబ్బంది చెప్పేసరికి మొదట్లో ఖంగుతిన్న మందుబాబులు, తర్వాత ఎక్కడలేని కోపాన్ని తెచ్చి చిందులేస్తున్నారు. అయితే తామేమీ చేయలేమని, ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఫోన్పే చేస్తేనే మందు ఇస్తామని లేకుంటే లేదని చేతులెత్తేయడంతో వైన్ షాపుల దగ్గర మందుబాబులు గగ్గోలు పెట్టారు. మద్యం అలవాటు ఉండి, ఫోన్పే సదుపాయం లేని వారంతా ఏం చేయాలో తెలియక తలలు పట్టుకున్నారు. మొత్తానికి కొత్తగా అమల్లోకి వచ్చిన మద్యం అమ్మకాల విధానంతో మందుబాబులకు ఏంచేయాలో పాలుపోని పరిస్థితి ఉంది.

# హరి నగరంలో అగ్ని ప్రమాదం. గుడిసె దగ్ధం.. రూ1 లక్ష నష్టం.



**నంద్యాల/రుద్రవరం, మే 27 (పీపుల్స్ మోటివేషన్):-**

రుద్రవరం మండలంలోని హరినగరం గ్రామంలో సోమవారం సంబంధించిన అగ్ని ప్రమాదంలో గుడిసె దగ్ధమైంది. ఈ ప్రమాదంలో రూ 1 లక్ష విలువచేసే దుస్తులు, వంట సామాగ్రి, ధాన్యము కాళీ బూడిద అయ్యాయి. గ్రామస్తులు వివరాల మేరకు గ్రామానికి చెందిన సవరం నాగరాజు అనే వ్యక్తి ఇంటిలో మంటలు వ్యాపించి గుడిసె పూర్తిగా దగ్ధమైందన్నారు. గ్రామస్తుల సకాలంలో స్పందించి మంటలు ఆర్పి వేశారన్నారు. కట్టుకున్న బట్టలతో బాధిత కుటుంబం అగ్ని ప్రమాదం నుంచి బయటపడ్డారని వారికి ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించి బాధితుని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# కొమురవెల్లి మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పిడిశెట్టి రాజు

**సిద్దిపేట, మే 27 (ఉమ్మడి వరంగల్ జిల్లా/చేర్యాల):-**

వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పిడిశెట్టి రాజు బీసీల ప్రత్యక్ష దైవం కొమురవెల్లి శ్రీ మల్లిఖార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కొమురవెల్లి మండలం పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ , ఉన్నత విద్యావంతులు తమ ఓటు హక్కును విధిగా వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యారంగా సమస్యల సాధన కోసం, ఉద్యోగుల హక్కుల కోసం గత పదిహేను ఏళ్ల సుధీర్ఘ ఉద్యమం,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మరియు ఇటీవల భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కీ భారత రత్న ఇవ్వాలని సైకిల్ యాత్ర గత పదేళ్లు గా అనేక ఉద్యమాలు చేసి విజయం సాదించిన చరిత్ర నాది కావున నా విజయం ఉద్యమకారుడిగా, నన్ను సామాన్యుడిగా భావించి విద్యావంతులు, మేధావులు నన్ను గెలిపిస్తారని ఎమ్మెల్సీగా నా విజయం ఖాయం అని రాజు ధీమాను వ్యక్తం చేశారు.




తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## రైతులకు పూర్తిస్థాయిలో విత్తనాలు మంజూరు చేయాలి : పిక్కిలి వెంకటేశ్వర్లు








**నందికొట్కూరు, మే 27 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్ర వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో రైతులకు పూర్తిస్థాయిలో విత్తనాలు అందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు తహసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కౌలు రైతులకు తక్షణమే మొక్కజొన్న , పత్తి, మినుము, కంది ,జీలుగా, వరి, ఉల్లి, మిరప, తదితర పంటలలో రైతులు 90% సబ్సిడీతో ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మరో ఏడు రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుంది కాబట్టి నాణ్యమైన విత్తనాలు రైతు భరోసా కేంద్రాలలో, ప్రైవేటు వ్యాపారస్తుల దగ్గర ఉండేటట్లు చూడాలని క్రిమిసంహారక మందులు అమ్మే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గత సంవత్సరం నందికొట్కూరు పట్టణంలో తీవ్రమైన కరువు ఏర్పడిందని రాష్ట్ర ప్రభుత్వం ఆరు మండలాల్లో తీవ్రమైన కరువు ఉన్నప్పటికీ కేవలం 3 మండలాల్లోనే కరువు మండలాలుగా ప్రకటించడంతో రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల చూపుతున్న అనైతిక వైఖరిని మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని రైతులకు కౌలు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ కింద ఇచ్చే రుణాలను ఎకరాకు లక్ష రూపాయలు పెంచి అలాగే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బి .నాగరాజు, చిన్న స్వాములు, వెంకటస్వామి ,కృష్ణ, ఉపేంద్ర, అన్వర్ భాష, లింగన్న, లక్ష్మీదేవి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చనిపోయిన హామాలి కురుమయ్య కుటుంబానికిఆర్థిక సహాయం

**లక్షలరూపాయల చెక్కును అందించిన, సింగిల్ విండో పాలకవర్గం**



**పెబ్బేరు, మే 27 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మండల పరిధిలోతాటిపాముల గ్రామానికి చెందినఅంకె కురుమయ్య దాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. కురుమయ్యకు భార్య ఇద్దరు కుమార్తెలు పేదరికంలో ఉన్న సంగతి తెలుసుకొని పెబ్బేరుసింగిల్ విండో పాలకవర్గచైర్మన్ గౌని కోదాండరాం రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,వాసుదేవారెడ్డి,మానవత దృక్పథంతో వారి కుటుంబానికి సోమవారం రోజు ఒక్క లక్ష రూపాయల చెక్కును అందజేసి,మళ్లీ రేపటి సీజన్లో మరొక లక్ష రూపాయలను కూతురులపై ఫిక్స్ డిపాజిట్ చేస్తామన్నారు.ఇట్టి కార్యక్రమంలో తాటిపాముల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమయ్య, ఎస్సీ సెల్ నాయకులు రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ రెడ్డి హత్యపై సమగ్ర విచారణ

**డిజిపికి బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు**

**హైదరాబాద్ :** భారాస నేత శ్రీధర్‌రెడ్డి హత్యపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ ఆ పార్టీ నేత ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ రాష్ట్ర డీజీపీ రవిగుప్తాకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శ్రీధర్‌రెడ్డి హత్య కేసు నిందితులను శిక్షించాలని డీజీపీని కోరినట్లు చెప్పారు. 'హత్య జరిగి నాలుగు రోజులైనా, మంత్రి జూపల్లి కృష్ణారావు మీద ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ కేసులో ఎవరినీ అరెస్ట్ చేయలేదు. ప్రధాన నిందితుడి ఇంట్లో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియా సమావేశం పెట్టారు. ముఖ్యమంత్రే ఈ రాష్ట్రానికి హోంమంత్రిగా ఉన్నారు. అందుకే, శ్రీధర్‌రెడ్డి హత్య కేసును ప్రత్యేక దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని డీజీపీని కోరాం. వారం రోజుల్లో ఈ కేసులో న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం'అని ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

# డిగ్రీ ప్రవేశాలను గాడిన పెట్టలేని ఉన్నత విద్యా మండలి

**కర్నూలు, మే 27 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్రంలో డిగ్రీ ప్రవేశాలు నిర్వహించడంలో ఉన్నత విద్యా మండలి తీవ్ర జాప్యని చేస్తుంది,అని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గేటు ఎర్రి స్వామి తెలుపుతూ గత సంవత్సరం కూడా సెప్టెంబర్ నెల చివరి వరకు జరపడం కారణంగా విద్యార్థులు పక్క రాష్ట్రాల వైపు చూస్తున్నారు. సరైన కాలంలో అడ్మిషన్స్ జరగని కారణంగా డిగ్రీ కన్వీనర్ కోటాలో 3.19 లక్ష్య కుపైగా సీట్లు ఉండగా కనీసం 1.53 లక్ష్య సీట్లుమాత్రమే భర్తీ అయ్యాయి. ఏపీఆర్డిసి రాసినటువంటి విద్యార్థులు ఈ డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ నత్తనడకన సాగుతున్న కారణంగా ఎటువంటి కళాశాలలో నిర్ణయించుకోవాలో తెలియని స్థితిలో అయోమయానికి గురి అవుతున్నారు. ఉన్నత విద్యా మండలి జాప్యం వల్ల ప్రసిద్ధి చెందిన డిగ్రీ కళాశాలు అటానమస్ క్యాంపస్లుగా పరిమితమవుతున్నాయి. తిరుపతిలో శ్రీ గోవింద రాజస్వామి కళాశాల, శ్రీ పద్మావతి కళాశాల, శ్రీ



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గేటు ఎర్రి స్వామి

వెంకటేశ్వర కళాశాలు, కర్నూల్లో కెవిఆర్ కళాశాల ఫర్ మెన్ కళాశాల సిల్వర్ జూబ్లీహిల్స్ వంటి కళాశాలలు క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలోకి వెళ్లడం ఇలా రాష్ట్రంలో మొత్తం మీదుగా ఉన్న డిగ్రీ కళాశాల యొక్క ఉనికిని కోల్పోవడానికి గల ప్రధాన కారణం ఉన్నత విద్యా మండలే అధికారులే భ్రష్టు పట్టిస్తున్నారు. రాష్ట్రంలో డిగ్రీ కళాశాలలో బీసీఏ, బీబీఏ, బీఎంఎస్, కోర్సులు ఏఐసిటిఈ నుండి అనుమతి పొందాలి అంటూ ఉన్నత విద్య మండలి నుంచి చెప్పినప్పటికీ యాజమాన్యాలు కోర్టును ఆశ్రయించారు. ఈ కేసును జూన్ 20 కి కోర్టువాయిదా ఇలా ఉన్నత విద్యా మండలి లో ఉన్న సమస్యల కారణంగా ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలై 43 రోజులు పూర్తయిన ఇంతవరకు షెడ్యూల్ విడుదల చేయలేదు. పక్కనున్న రాష్ట్రాలు మాత్రం డిగ్రీ మూడో విడతను షెడ్యూల్ విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న విద్యార్థులను విద్యకు దూరం చేసే ప్రయత్నం ఉన్నత అధికారులే కారణమవుతున్నారు. ఇకనైనా ఉన్నత విద్యా మండలి 2024 - 25 సంవత్సరం షెడ్యూల్ ను త్వరితగతినా విడుదల చేయాలని వాపోయారు.

## బిడ్డల భవిష్యత్తు కోసం తన బిడ్డలను త్యాగం చేసిన త్యాగం మూర్తి మాత రమాబాయి భీమ్రారావ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**శ్రీరంగాపూర్ /వనపర్తి, మే 27 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి సతీమణి రమాబాయి గారి 89 వర్ధంతి వేడుకలు అంబేద్కర్ స్టాచు దగ్గర నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు మరియు ఉద్యోగస్తులు గ్రామ పెద్దలు యువకులు చిన్నారులు ఇతరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటు వినియోగించుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

- లంబడా లైవ్ ఐక్యవేదిక జిల్లా కోఆర్డినేటర్ లావుడియా రాజు నాయక్

**వరంగల్, మే 27 (పీపుల్స్ మోటివేషన్):-**



వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ వరంగల్ జిల్లా కేయూ ఇంజనీరింగ్ ఉమెన్స్ కాలేజీలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు వినియోగించడం జరిగింది. ఇందులో ముఖ్యులు రెండో డివిజన్ కార్పొరేటర్ లావుడియా అనూష రవి నాయక్ గిరిజన జిల్లా ప్రధాన కార్యదర్శి వీరన్న నాయక్ లంబాడా లైవ్ ఐక్యవేదిక డిస్టిక్ కో ఆర్డినేటర్ లావుడియా పల్లవి రాజు నాయక్ చైతన్య కాలేజ్ సబ్ రిజిస్టార్ భూక్య మౌనిక మురళి మరియు ఎనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ కల్పన విజయ్ యూత్ నాయకుడు రామకృష్ణ మరియు తమిళనాడు స్టేట్ లోని నైవేలి లో ఏఈ గా ఉద్యోగం చేస్తున్న కేతావత్ సందీప్ కుమార్ మాధవి వచ్చి ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎలక్షన్ ఓటును వినియోగించుకున్నారు. అందరు ఓటు హక్కును వినియోగించినందుకు లంబడా లైవ్ ఐక్యవేదిక జిల్లా కోఆర్డినేటర్ లావుడియా రాజు నాయక్ అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకున్నారు.




## ఘనంగా మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి

- మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ స్వాతంత్ర సమరయోధుడు
- ఆ మహనీయుని వర్ధంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణం
- రజావారి బంగ్లాను 1959 అక్టోబర్ 11న విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేశారు
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి



**వనపర్తి బ్యూరో, మే 27 (పీపుల్స్ మోటివేషన్):-**

వనపర్తి జిల్లా కేంద్రంలోని భారత దేశ తొలి ప్రధానమంత్రి స్వాతంత్ర సమరయోధుడు భారతరత్న జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అదేవిధంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నంది హిల్స్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ స్వాతంత్ర సమరయోధుడు ఆ మహనీయుని వర్ధంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణం నెహ్రూ వనపర్తి పట్టణంలో ఉండే రాజరామేశ్వరరావు బంగ్లను రాజుల ఆధీనం నుండి విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని రాజా గారి బంగ్లాను 1959 అక్టోబర్ 11న మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ గారు వనపర్తి విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగింది 1929లో కాంగ్రెస్ అధ్యక్షునిగా నెహ్రూ బ్రిటిష్ రాజ్ నుండి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పిలుపునిచ్చారు నెహ్రూ మరియు కాంగ్రెస్ 1930లో భారత రాజకీయాల్లో ఆధిపత్యం చెలాయించారు 1937లో పావిన్షియల్ ఎన్నికల్లో లౌకిక దేశ రాజ్యం యొక్క ఆలోచనను ప్రోత్సహించారు కాంగ్రెస్ ఎన్నికలను కైవసం చేసుకోవడానికి మరియు అనేక ప్రావిన్సులలో ప్రభుత్వాలను ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చాడు 1946 అక్టోబర్ లో కొంత సంకోచంతో లీగ్ అతని ప్రభుత్వంలో చేరడంతో నెహ్రు సెప్టెంబర్ 1946లో భారతదేశానికి తాత్కాలిక ప్రధాన మంత్రి అయ్యారు 1947లో దేశ ప్రధానమంత్రి అయి 17 ఏళ్ల పాటు ఆ పదవిలో కొనసాగా అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త మున్సిపల్ వైస్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్స్ మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । మే । 28 । 2024


# మాదక ద్రవ్యాల నియంత్రణ కొరకు జిల్లా స్థాయి సమావేశం




- మాదక ద్రవ్యాల వాడకం వల్ల జరిగే దుష్పరిణామాల పై అవగాహన
- కృష్ణా నది పరివాహక ప్రాంతంలో గంజాయి సాగు అయ్యే ప్రమాదం
- వ్యవసాయ,అటవీ శాఖ,పోలీస్ శాఖ ద్వారా సమిష్టి గా నిఘా ఉంచాలి
- సాగు చేస్తూ పట్టుబడితే క్రిమినల్ కేసులు పెట్టడమే కాకుండా రైతుబంధు రద్దు చేయాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్

**వనపర్తి బ్యూరో, మే 17 (పీపుల్స్ మోటివేషన్):-**

వనపర్తి జిల్లా యువత మాదక ద్రవ్యాల వినియోగం,చెడు అలవాట్లు నుండి దూరం ఉండే విధంగా కళాశాలలు ప్రారంభం అయ్యే నాటి నుండి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం ఐ.డి.ఒ సి కాన్ఫరెన్స్ హాల్లో జూమ్ మీటింగ్ ద్వారా మాదక ద్రవ్యాల నియంత్రణ జిల్లా స్థాయి సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుందని, అడ్మిషన్లు పూర్తి అయిన వెంటనే కళాశాలల విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకం వల్ల జరిగే దుష్పరిణామాల పై అవగాహన కల్పించాలని సూచించారు.ఇందుకు ఒక ప్రత్యేక నోడల్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కాకుండా పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా తగు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.కృష్ణా నది పరివాహక ప్రాంతంలో గంజాయి సాగు అయ్యే ప్రమాదం ఉందని, దీనిని అరికట్టేందుకు వ్యవసాయ, అటవీ శాఖ,పోలీస్ శాఖ ద్వారా సమిష్టి గా నిఘా ఉంచాలని ఆదేశించారు.సాగు చేస్తూ పట్టుబడితే క్రిమినల్ కేసులు పెట్టడమే కాకుండా రైతుబంధు రద్దు చేయాలని సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్,తహసిల్దార్ కిషన్ నాయక్,జూమ్ ద్వారా అదనపు ఎస్పీ రామదాసు తేజావత్ ఆర్డీఓ పద్మావతి,డ్రగ్ ఇన్స్పెక్టర్ తసీదారులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్లో రైతులకు విత్తనాలు, బ్యాంకుల నందు పంట రుణాలు ఇవ్వాలి

**గ్రామాలలో నకిలీ విత్తనాలు అరికట్టాలి**

**దేవనకొండ, మే 27 (పీపుల్స్ మోటివేషన్):-**

ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న సందర్భంగా రైతాంగానికి 90 శాతం సబ్సిడీతో ఎరువులు విత్తనాలు ఇవ్వాలని అలాగే బ్యాంకులో నందు ఎలాంటి షరతులు లేకుండా ఆణాలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. మద్దిలేటి శెట్టి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే. తిమ్మయ్య, సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు అధ్యక్షతన తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న తరుణంలో ఇప్పటివరకు పూర్తిస్థాయిలో విత్తనాలు సరఫరా చేయడం లేదన్నారు. పంట రుణాలు ఇవ్వడం ప్రారంభించడం లేదన్నారు. కనుక తక్షణమే రైతాంగానికి అవసరమైన అన్ని రకాల విత్తనాలు 90% సబ్సిడీపై అందించాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు.మరో వారం రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుంది. అర కోరగా వర్షాలు పడుతున్నాయి. రైతులకు అవసరమైన విత్తనాలు సరఫరా చేయడంలేదు. ప్రభుత్వం నామమాత్రపు చర్యలు చేపట్టింది. పూర్తిస్థాయిలో రైతంగానికి అవసరమైన విత్తనాలు, మినుము, పెసర, నువ్వులు, వేరుశనగ, వరి, కంది తదితర పంటల విత్తనాల సరఫరాకు సత్వర చర్యలు చేపట్టాలి. రాష్ట్రంలో గత సంవత్సరం తీవ్రమైన కరువుతో రైతులు ఇబ్బంది పడ్డారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఇచ్చే నామమాత్ర సబ్సిడీ కాకుండా సబ్సిడీ శాతాన్ని 90% పెంచాలని అలాగే గత ఖరీఫ్,రబీ సీజన్ ల లో పంట నష్టపోయిన రైతాంగానికి పంటల బీమా సొమ్ము ఇంతవరకు ప్రభుత్వం చెల్లించలేదు. పూర్తిస్థాయిలో పంటల బీమా సొమ్ము రైతాంగానికి తక్షణమే అందించాలి. అదే విధంగా పంట రుణాలు బ్యాంకులు సక్రమంగా ఇచ్చే పరిస్థితిలో లేవు. ఈ పరిస్థితుల్లో పెరుగుతున్న వ్యవసాయ ఖర్చులను దృష్టిలో పెట్టుకొని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి రైతులకు, కౌలు రైతులకు రుణ సౌకర్యం పెంచాలి. ప్రతి రైతుకూ ఎలాంటి షరతులు లేకుండా 5 లక్షల రూపాయల వరకు పంట రుణాలు ఇవ్వాలి. కావున తక్షణమే రైతులకు సబ్సిడీ విత్తనాలు,ఎరువులు,పంట రుణాలు,పంటల బీమా సొమ్ము,పంట నష్టపరిహారం డబ్బులు తక్షణమే ఇచ్చి రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు కండప్ప, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రాజశేఖర్, సిపిఐ ప్రజాసంఘాల నాయకులు రామాంజనేయులు, నాగరాజు, రవి, శ్రీనివాసులు, కోదండ, రామంజి, భాష, రంగస్వామి, భాస్కర్, మహమ్మద్, అనుమప్ప, చంద్ర, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వాస పురంవెంకటేశ్వర స్వామి ఆలయంలో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

**నంద్యాల/ రుద్రవరం, మే 27 (పీపుల్స్ మోటివేషన్):-**

రుద్రవరం సమీపంలో వెలిసిన శ్రీ వాస పురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ద్వితీయ వార్షికోత్స వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం శ్రీ మహా త్రిపుర సుందరి సమేత మానస లింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పురోహితులు వెల్లాల పుల్లయ్య ,వారణాసి గోపి శర్మ ,శివ స్వామి ఆధ్వర్యంలో ఉదయం మహాగణపతి పూజ, మహాన్యాస పారాయణం, మహాలింగార్చన ,ఏకాదశ వార రుద్రాభిషేకం, అగ్ని ప్రతిష్ట, రుద్ర స్వాహకార హోమం, శాంతి హోమం, పౌష్టిత హోమం, పూర్ణాహుతి మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రము కార్యక్రమాన్ని హాజరైన మహిళలకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన భక్తులకు అల్పాహారము, భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సింగతల మధుసూదన్ రెడ్డి, లింగం వెంకట రంగనాయకుల శెట్టి, కానాల ఈడిగే నరసింహులు, పలువురు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



## స్వతంత్ర సమరయోధులు,పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి వేడుక

- భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాబాయి 89 వర్ధంతి



**శ్రీరంగాపూర్/ వనపర్తి, మే 27 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో లోని అంబేద్కర్ చౌరస్తా నందు శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు బి.రాములు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకను పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు %దీ%. కుమ్మరి గోవిందు, మండల ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, కంబలాపూర్ ఎంపీటీసీ ఎల్ల స్వామి, రైతు కమిటీ అధ్యక్షుడు పి. రాముడు, రామరాజు, ఎస్సీ సెల్ శీను,బహుజన రమేష్, చందు, శేరుపల్లి వెంకటేష్ సాగర్,వెంకటయ్య, శ్రీరాములు,సోషల్ మీడియా సోప్పరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బావార్చి హోటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

- ఉద్యోగ ఉపాధి పై యువత ముందుచూపుతో నడవాలి
- నిరుద్యోగ యువకులు ఉద్యోగా లను పొందేందుకు ప్రయత్నాలు చేస్తూ
- స్వయం ఉపాధిపై దృష్టి సారించి ఇలాంటి ఉపాధి మార్గాల చేస్తూ
- మంచి భవిష్యత్తులో రాణించాలని
- ఉద్యోగ ఉపాధి పై యువత ముందుచూపుతో నడవాలి
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి



**వనపర్తి బ్యూరో, మే 27 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేర్ మున్సిపల్ కేంద్రంలో యువత ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల కోసం ప్రయత్నం చేస్తూనే వారి సొంత కాలపై నిలబడేందుకు కావలసిన ఉపాధి మార్గాలను ఎంచుకొని భవిష్యత్తులో రాణించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామానికి చెందిన ఉప్పల ప్రవీణ్ కుమార్ రెడ్డి పెబ్బేరు పట్టణంలో ఏర్పాటు చేసుకున్న బావార్చి హోటల్ ను ఆయన సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువకులు ఉద్యోగా లను పొందేందుకు ప్రయత్నాలు చేస్తూనే స్వయం ఉపాధిపై దృష్టి సారించి ఇలాంటి ఉపాధి మార్గాలను ఎన్నుకొని భవిష్యత్తులో రాణించాలని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్లు అశ్విని సత్యనారాయణ,అక్కమ్మ,భాను ప్రకాష్ రెడ్డి,సురేందర్ గౌడ్,గుమ్మడం వెంకట్రాంరెడ్డి,శ్రీరంగాపురం మండ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేట ఘాట్ రోడ్డులో ఆటోబోల్తా

**ఒకరు మృతి...పలువురు గిరిజనులకు గాయాలు**

**పార్వతీపురం,మే(పీపుల్స్ మోటివేషన్):**

పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలం వంబరిల్లి ఘాట్ రోడ్డులో ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా.. 17 మంది గిరిజనులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. ఘాట్ రోడ్డు ఎక్కుతున్న సమయంలో ఆటో అదుపు తప్పి పక్కనే ఉన్న లోయలో పడిపోయింది. ఆటో నుజ్జునుజ్జయింది. బాధితులంతా సీతంపేట సంత పూర్తి చేసుకొని తిరిగి ఇంటికివెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన విషయం తెలుసుకున్న స్థానికులు లోయలోకి దిగి క్షతగాత్రులను బయటకు తీసి, సీతంపేట ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. ప్రధాన వైద్యాధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది వైద్య సేవలు అందించారు. ప్రథమచికిత్స అనంతరం 10 మందిని శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించారు. వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటనలో 12 ఏళ్ల కార్తీక్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సంఘటన స్థలం, ఆస్పత్రి వద్ద క్షతగాత్రులు, బాధితుల కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. సీతంపేట పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధితులను పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గం కూటమి అభ్యర్థి నిమ్మక జయకృష్ణ పరామర్శించారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# మహిళను మోసం చేసి పరారీలో ఉన్న నిందితున్ని పట్టుకున్న ఇన్స్పెక్టర్ కే శ్రీనివాసులు



**దేవనకొండ, మే 28 (పీపుల్స్ మోటివేషన్):-**

సోమవారం మధ్యాహ్నం 2:00 గంటల సమయములో కర్నూల్- బళ్ళారి హైవే రోడ్డులో గల కరివేముల గ్రామములో గల తెర్నేకల్ క్రాస్ రోడ్డు వద్ద దేవనకొండ మండలం, తెర్నేకల్ గ్రామానికి చెందిన వాల్మీకి తలారి చంద్రశేఖర్, తండ్రి: రాముడు, వయస్సు 30సం రాలు అను వ్యక్తి గత మూడు నెలల కిందట తన దేవనకొండ మండలం, పొట్లపాడు గ్రామానికి చెందిన బాధితురాలు ను పెళ్లి చేసుకుంటాను అని మాయమాటలు చెప్పి నమ్మించి, పెళ్లి చేసుకోకుండా మోసము చేసినందుకు, సదరు మహిళా ఫిర్యాది మేరకు దేవనకొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అయిన కె. శ్రీనివాసులు కేసు నమోదు చేసి, దర్యాప్తులో బాగంగా సదరు ముద్దాయిని ఇన్స్పెక్టర్ మరియు అతని సిబ్బంది కలిసి పంచయతిదారుల సమక్షములో అరెస్టు చేసి, సదరు ముద్దయిని రిమాండ్ నిమిత్తం పత్తికొండ జెఎఫ్సీఎం కోర్టు కి పంపదమైనది. దేవనకొండ మండల ప్రజలకు తెలియచేయడము ఏమనగా! ఎవ్వరైనా మహిళల పట్ల ఇటువంటి నేరాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ వారిపై రౌడీ షీట్ కూడా ఓపెన్ చేయడం జరుగుతుంది, కావున మండల ప్రజలకు ఇటువంటి నేరాలకు పాల్పడొద్దు అని దేవనకొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అయిన కె.శ్రీనివాసులు తెలియచేయడమైనది.

# రైతులకు విత్తనాలు పూర్తిస్థాయిలో అందించాలనీ సచివాలయం ముందు ఆందోళన

**పి కోటకొండ గ్రామ ప్రజలు**



**దేవనకొండ, మే 27 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండలం పి కోటకొండ గ్రామ పంచాయతీ చాలా పెద్దది దీని పరిధిలో రెండు సచివాలయాలు ఉన్నాయి. ఈ పంచాయతీ పరిధిలో చాలా వరకు ఎక్కువ సంఖ్యలో వ్యవసాయం చేసే రైతులు ఉన్నారు పి కోటకొండ లో ఉన్న రెండు సచివాలయలకు సంబంధించి 150 క్వింటాళ్లకు పైగా వేరుశనగ విత్తనాలు వచ్చాయి. వచ్చిన విత్తనాలు రైతులకు ఏమాత్రం సరిపోవటం లేదని సచివాలయం ముందు సోమవారం రైతులు ఆందోళన చేశారు.గ్రామానికి చెందిన కె.బి నర్సి మాట్లాడుతూ వచ్చిన వాటిలో కొందరు రాజకీయ నాయకులు పలుకుబడి ఉపయోగించి తీసుకెళు _న్నారన్నారు. న్యాయం ప్రకారంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతుకు విత్తనాలు చేరాలన్నారు. ఇంకా 200 క్వింటాళ్ల విత్తనాలు రైతులకు అవసరం ఉందన్నారు. ప్రతి రైతుకు విత్తనాలు పూర్తిస్థాయిలో అందించకపోతే గ్రామంలో ఉండే రైతులందరికీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని గ్రామ రైతులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ కే కౌలుట్ల, మధు, లక్ష్మణస్వామి తదితర రైతులు పాల్గొన్నారు.

# ఆరోపణలు చేస్తే వ్యక్తిగత విమర్శలా

**మండిపడ్డ బిజెపి పక్షనేత మహేశ్వర్ రెడ్డి**

**హైదరాబాద్,మే(పీపుల్స్ మోటివేషన్):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 19 ప్రశ్నలతో లేఖ రాస్తే.. ఒక్క ప్రశ్నకు మాత్రమే ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పారని భాజపా శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. తాను చేసిన వ్యాఖ్యలపై ఉత్తమ్ వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'పైరవీ చేసి భాజపా ఎల్పీ పదవి తెచ్చుకున్నానని చేసిన వ్యాఖ్యలు సరికాదు. ఇది కాంగ్రెస్ కాదు. అందరి సమన్వయంతో నాకు భాజపాఎల్పీ నేతగా అవకాశం కల్పించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. మీరు పీసీసీ పదవి ఎలా తెచ్చుకున్నారో నాకు తెలియదా..? మీలా దిగజారి ఆరోపణలు చేయలేను. మా అధ్యక్షుడి అనుమతితోనే సీఎంను కలవడానికి వెళ్లాను. ఆర్ ట్యాక్స్, బీ ట్యాక్స్‌పై మాట్లాడినప్పుడు స్పందించని ఉత్తమ్.. యూ ట్యాక్స్‌పై మాట్లాడినప్పుడు మాత్రం స్పందించారంటే అవినీతి ఎంత జరిగిందో అర్థం అవుతోంది. పౌరసరఫరాల శాఖలో జరిగిన అవినీతిపై సిట్టింగ్ జడ్జితో లేదా సీబీఐతో విచారణ జరిపించాలి' అని ఆయన డిమాండ్ చేశారు.

# గౌరిగోపాల్ హాస్పిటల్‌లో సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం









**కర్నూలు, మే 27 (పీపుల్స్ మోటివేషన్):-**

అత్యవసర పరిస్థితుల్లో మనిషి ప్రాణాలు కాపాడేందుకు సీపీఆర్ చేసే విధానంపై ప్రతి ఒక్కరికీ కనీస అవగాహన ఉండాలని కర్నూలు నగరంలోని ప్రముఖ గౌరిగోపాల్ హాస్పిటల్ వైద్యులు చెప్పారు. అంతర్జాతీయ అత్యవసర చికిత్స దినోత్సవం సందర్భంగా గౌరిగోపాల్ హాస్పిటల్‌లో సీపీఆర్‌పై ఆసుపత్రి సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీపీఆర్ ఏ విధంగా చేసి పేషెంట్ ప్రాణాలు కాపాడగలగాలో వివరించారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ గుండెజబ్బులు వయస్సుతో నిమిత్తం లేకుండా వస్తున్నాయన్నారు. ఎంతో మంది ఉన్నట్టుండి గుండె సంబంధిత జబ్బులతో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. హార్ట్ఎటాక్ వచ్చిన సమయంలో ఆసుపత్రికి వెంటనే తీసుకెళ్లలేని సందర్భంలో సీపీఆర్ చేసి ప్రథమ చికిత్సను అందించాలన్నారు. అనంతరం సమీప ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ఆకస్మిక గుండెపోట్ల నుండి ప్రజలను రక్షించేందుకు అన్ని వర్గాల ప్రజలకు దీనిపై అవగాహన ఉండాలన్నారు. తమ గౌరిగోపాల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివశంకర్ రెడ్డి, డాక్టర్ మాలకొండయ్య, డాక్టర్ ఖాద్రి, డాక్టర్ చంద్రశేఖర్, డ్యూటీ డాక్టర్లు, నర్సులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన స్వామివార్ల ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

- రెండు రోజులపాటు లక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వాసాపుర వెంకటేశ్వరస్వామిల వారికి విశేష పూజా కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకున్న ఆలయ నిర్వాహకులు..
- పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు అన్నదానం, అల్పాహార సౌకర్యం




**రుద్రవరం, మే 27 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల జిల్లాలోని రుద్రవరం మండలం కొండమాయపల్లె గ్రామ పంచాయతీ, వెలగల పల్లె గ్రామ పొలిమేరలో వెలిసిన శ్రీ లక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వాసాపుర వెంకటేశ్వరస్వామి దేవస్థానం, మహా త్రిపుర సుందరీ సమేత మానస లింగేశ్వరస్వామి దేవస్థానములు ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు వెల్లాల పుల్లయ్య, వారణిసి గోపీ శర్మ మరియు శివస్వామిలు, అధ్యక్షులు సింగతల మధుసూదన రెడ్డి, ఉపాధ్యక్షులు ఎల్.వి రంగనాయకులు, కోశాధికారి ఇ కె వి నరసింహులు, అన్నదాత ఎం ఓబులయ్య తెలిపారు. ఉదయం 7 గంటలకు మహాగణపతి పూజ, 8 గంటలకు మహాలింగార్చన, ఏకాదశవార రుద్రాభిషేకం, ఉదయం 9 గంటలకు అగ్ని ప్రతిష్ట, రుద్ర హెూమం, మధ్యాహ్నం త్రిపుర సుంద రీసమేత మానస లింగేశ్వరస్వామి వారి కళ్యాణ మహెూత్సవ కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం 4గంటలకు మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఉదయం, మధ్యాహ్నం అల్పాహారం, భోజన సౌకర్యాలు కల్పించినట్లు అన్నారు. స్వామి, అమ్మవార్ల కళ్యాణం నిర్వహించాలనుకునే భక్తులకు రూ.1500 చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాగే 28వ తేదీన మంగళవారం కూడా ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు వివిధ రకాల విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు అన్నారు. స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు వేయించాలనుకునే వారు 9703719805, 9494219808 నంబర్లను సంప్రదించాలన్నారు.


తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । మే । 28 । 2024
జనరల్ న్యూస్
07

## ఓటీటీ ప్రియులకు జియో 50శాతం ఆఫర్




ఓటీటీ ప్రియులకు జియో టెలికాం సర్వీస్ ప్రొవైడర్ శుభవార్త చెప్పింది. ఓ సరికొత్త ప్రీమియం వార్షిక సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను తీసుకొచ్చింది. గతంలో రూ.999 ధరతో అందించిన వార్షిక ప్లాన్ మాదిరి ప్రయోజనాలు ఈ సరికొత్త ప్లాన్‌లో కూడా అందించనుంది.ఇప్పుడు తీసుకొచ్చిన కొత్తప్లాన్ ద్వారా ఎలాంటి ప్రకటనలు లేకుండా 4కే రిజల్యూషన్‌తో స్ట్రీమింగ్ వీడియోను ఆస్వాదించొచ్చు. వాస్తవానికి ఈ ప్లాన్ వార్షికధర రూ.599. అయితే ప్రారంభ ఆఫర్ కింద దీనిని రూ.299కే అందిస్తున్నారు. అంటే 50శాతం డిస్కౌంట్ ఆఫర్ లభిస్తోంది. మొదటి 12నెలల బిల్లింగ్ సైకిల్ ముగిశాక సబ్‌స్క్రిప్షన్ కావాలంటే పూర్తి మొత్తంలో రీచార్జి చేయాల్సి ఉంటుంది. ఏడాది పొడవునా ఒక డివైజ్‌లో ఎలాంటి వాణిజ్య ప్రకటనలు లేకుండా కంటెంట్‌ను వీక్షించొచ్చు. డౌన్‌లోడ్ చేసుకుని ఆఫ్‌లైన్‌లోనూ కంటెంట్‌ను ఆస్వాదించొచ్చు.అయితే ప్రస్తుతం జరుగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్, ఇతర క్రీడలు, ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాలు మాత్రం ప్రకటనలతోనే వస్తాయి. ఇటీవల జియో రూ.29, రూ.89తో (ఫ్యామిలీ ప్యాక్) రెండు కొత్త ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ప్లాన్లను తీసుకొచ్చింది. ఇవి నెలవారీ ప్లాన్లు. సినిమాలు, హాలీవుడ్ బ్లాక్‌బస్టర్లు, పిల్లల షోలు, టీవీ ఎంటర్‌టైన్‌మెంట్‌ను స్మార్ట్ టీవీసహా ఏ డివైజ్‌లోనైనా వీక్షించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం తీసుకొచ్చిన వార్షిక ప్లాన్‌లోనూ ఈ తరహా సదుపాయాలే ఉన్నాయి. జియో గత నెలలో ప్రీమియం ఫ్యామిలీ సబ్‌స్క్రిప్షన్ చార్జీలను రూ.149 నుంచి రూ89కి తగ్గించింది. ఈ ప్లాన్‌లో ఒకేసారి నాలుగు డివైజ్‌లలో కంటెంట్‌ను వీక్షించొచ్చు.

## బెంగళూరును దాటేస్తున్న హైదరాబాద్..



చాలా మందికి లవబుల్ సిటీ. తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి విద్యార్థి చదవు అయిపోగానే పరుగెత్తేది హైదరాబాద్ వైపే. ఎందుకంటే అక్కడ అవకాశాలు దొరకుతాయి.. ట్రైనింగ్ సెంటర్లు ఉంటాయి.. ఏదో ఒకరకంగా సెటిల్ కావచ్చున్న అంచనాతో అందరూ హైదరాబాద్ వైపు చూస్తుంటారు. అయితే ఇటీవల ఓ సర్వేలో మరో ఆసక్తికరమైన అంశం వెలుగులోకి వచ్చింది. సాధారణంగా ఐటీ జాబ్స్ అంటే మొదట గుర్తొచ్చేది బెంగళూరే. అక్కడ ఉద్యోగం చేసేందుకు ఐటీ ప్రొఫెషనల్స్ కూడా ఇష్టపడతారు. అయితే ఇటీవల ఐటీ ఉద్యోగుల ఆలోచనా విధానం మారుతోంది. చాలా మంది బెంగళూరు కన్నా హైదరాబాద్ లోనే ఉద్యోగం చేస్తామని చెబుతున్నారంట. హైదరాబాద్ తర్వాత బెంగళూరును ఇష్టపడుతున్నారట. దేశంలో ఓవరాల్ గా ఐటీ జాబ్స్ తగ్గినప్పటికీ ఈ రెండు నగరాల్లో జాబ్స్ కొదువేలేదని గ్లోబల్ జాబ్ మ్యాచింగ్ అండ్ హైరింగ్ ప్లాట్ ఫారం 'ఇన్‌డీడ్' ప్రకటించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.. గ్లోబల్ జాబ్ మ్యాచింగ్ అండ్ హైరింగ్ ప్లాట్‌ఫారమ్ ఇన్‌డీడ్ ఏప్రిల్ 2023 నుంచి ఏప్రిల్ 2024 వరకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) ఉద్యోగాల స్థితిని హైలైట్ చేస్తూ కొత్త డేటాను విడుదల చేసింది. ఈ డేటా ప్రకారం, ఐటీ రంగంలో ఉద్యోగ నియామకాలు హైదరాబాద్‌లో 41.5%, బెంగళూరులో 24% పెరిగాయి. ఈ నగరాలు ఐటీ ప్రొఫెషనల్స్ ఇష్టపడుతున్న అగ్ర గమ్యస్థానాలుగా పేర్కొంది. ఆసక్తికరంగా, జాబ్ క్లిక్‌లలో కూడా గణనీయమైన పెరుగుదల ఉంది, హైదరాబాద్‌లో ఉద్యోగార్థుల ఆసక్తి 161% పెరిగింది. బెంగళూరులో 80% పెరిగింది. దేశం మొత్తం మీద చూస్తే.. ఐటీ ఉద్యోగ అవకాశాలు తగ్గాయి. జాబ్ పోస్టింగ్‌లు 3.6% తగ్గాయి. అనిశ్చిత ప్రపంచ ఆర్థిక వాతావరణం కారణంగా టెక్ కంపెనీలు నియామకంలో జాగ్రత్తగా ఉన్నాయని ఇది సూచిస్తుంది. ఇన్‌డీడ్ ఇండియా సేల్స్ హెడ్ శశి కుమార్ మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ అండ్ ఐటీ పొజిషన్‌లను ప్రస్తుతం ఈ రంగంలో పనిచేస్తున్న వారికే కాకుండా కొత్త కెరీర్ అవకాశాల కోసం వెతుకుతున్న వ్యక్తులు కూడా ఎక్కువగా కోరుతున్నారు. లేఆఫ్‌లు ఉన్నప్పటికీ, ఐటీ ఉద్యోగాల ఆకర్షణ పెరిగింది. ఈ పాత్రలకు సాధారణంగా అవసరమైన విస్తృతమైన నైపుణ్యం, శిక్షణ, అనుభవం కారణంగా ఐటీలో ఈ బలమైన ఆసక్తి ఉంటోంది.

## వాణిజ్య భాగస్వామ్యాల్లో లోటే ఎక్కువ




మన దేశం నుంచి వివిధ దేశాలకు ఎగుమతులు, అక్కడి నుంచి దిగుమతులు జరుగుతుంటాయి. మన ఎగుమతుల బిల్లు కంటే, దిగుమతుల బిల్లు అధికంగా ఉంటే, మన దేశానికి వాణిజ్య లోటుగా పరిగణించాలి. అదే మన ఎగుమతులు అధికంగా ఉండి, దిగుమతులు తక్కువగా ఉంటే, మనకు వాణిజ్య మిగులు లభించినట్లు. మనదేశంతో వాణిజ్య లావాదేవీలు అధికంగా నెరపే 10 దేశాలతో చూసుకుంటే, తొమ్మిది దేశాలతో మన దేశానికి వాణిజ్య లోటు నమోదవుతోంది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో అమెరికా-భారత్ మధ్య 118.28 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం నమోదు కాగా, మనకు వాణిజ్య మిగులు 36.74 బిలియన్ డాలర్లుగా ఉండటం గమనార్హం. చైనా, రష్యా, సింగపూర్, కొరియా సహా 9 దేశాలతో మనకు వాణిజ్య లోటే నమోదైంది. 2022-23తో పోలిస్తే చైనా, రష్యా, కొరియా, హాంకాంగ్‌లతో మనకు వాణిజ్య లోటు పెరిగింది. యూఏఈ, సౌదీ అరేబియా, ఇండోనేషియా, ఇరాక్‌లతో వాణిజ్య లోటు తగ్గింది. ః 2023-24లో మన దేశానికి అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా చైనా కొనసాగింది. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక 118.4 బి.డాలర్లుగా నమోదైంది. తర్వాత స్థానంలో అమెరికా నిలిచింది. 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాల్లో ద్వైపాక్షిక వాణిజ్యంలో అమెరికా అగ్ర స్థానంలో ఉండేది. యూకే, బెల్జియం, ఇటలీ, ఫ్రాన్స్, బంగ్లాదేశ్‌లతో కూడా మన దేశానికి వాణిజ్య మిగులు ఉంది.

# ఆరు ప్రాజెక్టులపై రెరా కొరడా




రేరా నిబంధనలు ఉల్లంఘించిన పలు రియల్ ఎస్టేట్ కంపెనీలకు షోకాజు నోటీసులు జారీ చేశారు. ఆరు కంపెనీలు రేరా అనుమతులు లేకుండా అక్రమాలకు పాల్పడుతున్నట్లుగా గుర్తించారు.మియాపూర్ ప్రజ్ఞ ఎకోస్పెన్, చింతల్‌కుంట శ్రీ సిద్ధి వినాయక ప్రాపర్టీ డెవలపర్స్, కొండాపూర్ నార్త్ ఈస్ట్ హెబిటీషన్స్, సంగారెడ్డి జిల్లా వి.ఆర్. ప్రమోటర్స్ అండ్ డెవలపర్స్, కెపిహెచ్‌బీ కాలనీ ఇన్వెస్టు ఇన్ ఫ్రా ప్రోజెక్టు, కొంపల్లి భారతి లేక్యూ టవర్ బిల్డర్స్ రేరా నిబంధనలు ఉల్లంఘించినందున 15 రోజుల లోగా సంజాయిషి సమర్పించాలని ఆదేశిస్తూ పోకాజు నోటీసులు జారీ చేసినట్టు రెరా అథారిటి పేర్కొంది.రియల్ ఎస్టేట్ కంపెనీలకు జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, డీటీసీపీ, యూడీఏ, టీజీఐఐసీ, ఇతర స్థానిక సంస్థల అనుమతులతో పాటు రెరా రిజిస్ట్రేషన్ ఉంటేనే కొనుగోలుదారులకు భద్రత, భరోసా చేకూరుతుందని రేరె తెలిపింది. ఇల్లు, ఫ్లాట్ కొనాలి అనుకునే వారు రేరా రిజిష్టర్డు ప్రాజెక్టులలో మాత్రమే కొనుగోలు చేయాలని రెరా అథారిటి కొనుగోలు దారులకు సూచించింది. ఫ్రీలాంచ్ ఆఫర్లను నమ్మి రెరా రిజిస్ట్రేషన్ లేని ప్రాజెక్టులలో కొని మోసపోరాదని రెరా అథారిటి విజ్ఞప్తి చేసింది. రేరా రిజిస్ట్రేషన్ పొందకుండా, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, డీటీసీపీ, యూడీఏ, టీజీఐఐసీ, ఇతర స్థానిక సంస్థల అనుమతులు లేకుండా వ్యాపార ప్రకటనలు జారిచేయడం, మార్కెటింగ్‌కు పాల్పడటం రేరా చట్ట రీత్యా నేరమని అథారిటి స్పష్టం చేసింది. కొనుగోలు చేసే ముందు ఆయా ప్రాజెక్టులు, కంపెనీల నేపథ్యం తెలుసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. రేరా అనుమతి పొందినవి, ఆయా ప్రాజెక్టుల పూర్తి వివరాలు, ప్రమోటర్ పేరు, చిరునామా, ఇతర అన్ని వివరాలు రేరా వెబ్ సైటులో అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. బాధ్యతగా పరిశీలించుకుని మోసాలకు గురికాకుండా కొనుగోలు చేసుకోవాలని రేరా స్పష్టం చేసింది.

## ఒక్కఆలోచనతో.. రూ.15780 కోట్ల బిజినెస్..



చదువు పూర్తయిన తరువాత ఏదో ఒక ఉద్యోగం చేయాలనుకునే వారు చాలామంది ఉన్నారు. అయితే బిజినెస్ చేసి ఎదగాలని చాలా తక్కువ మందికి మాత్రమే ఉంటుంది. అలాంటి కోవకు చెందిన వారిలో ఒకరు 'ప్రతీక్ సూరి'.ఇంతకీ ఈయన ఎవరు? ఈయన చేస్తున్న బిజినెస్ ఏంటి? వ్యాపారంలో ఎలా సక్సెస్ సాధించారు అనే మరిన్ని వివరాలు ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం. ఢిల్లీకి చెందిన ప్రతీక్ సూరి తన పాఠశాల విద్యను బరాఖంబా రోడ్‌లోని మోడరన్ స్కూల్‌లో పూర్తి చేశారు. ఆ తరువాత 2006లో అతను దుబాయ్‌లోని బిట్స్ పిలానీలో మెకానికల్ ఇంజనీరింగ్ చదవడానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కి వెళ్లాడు.దుబాయ్‌లో చదువుకునే రోజుల్లోనే.. సుమారు 200 విభిన్న దేశాలకు చెందిన వ్యక్తులతో కూడిన యూఏఈ జనాభాలోని అపారమైన వైవిధ్యం అతనిని ఎంతగానో ఆకర్షించింది. ఆ సమయంలోనే గ్లోబల్ కమ్యూనిటీలో లీనమవ్వడం కావలసిన అపరిమితమైన అవకాశాల గురించి కూడా తెలుసుకున్నారు. చదువు పూర్తయిన తరువాత.. సొంతంగా బిజినెస్ స్టార్ట్ చేయాలని ఆలోచించి.. అనుకున్న విధంగానే 2012 ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను ఉత్పత్తి చేసే 'మాసర్' (%మీుంవతీ%) సంస్థను స్థాపించారు. ఈ సంస్థ అతి తక్కువ కాలంలోనే ఆఫ్రికన్ మార్కెట్‌లో కూడా విస్తరించింది. కంపెనీ ఉత్పత్తి అయిన స్మార్ట్ టీవీ.. ఆఫ్రికన్ మార్కెట్‌లో అనూహ్యమైన ఆదరణ పొందగలిగింది. ఆ సమయంలో కంపెనీ ఏకంగా 8,00,000 యూనిట్ల బ్రాండ్ స్మార్ట్ టీవీలను విక్రయించగలిగింది. ఆ తరువాత ఆఫ్రికన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో పెట్టుబడులు పెట్టడంతో మాసర్ కంపెనీ మరింత గణనీయమైన పురోగతిని సాధించగలిగింది.

## బంగారం ప్రియులకు షాక్..



బంగారం ప్రియులకు షాకింగ్ న్యూస్. గత వారం రోజులుగా తగ్గుముఖం పట్టిన పసిడి ధరలు.. నేడు భారీగా పెరిగాయి. సోమవారం (మే 27) బులియన్ మార్కెట్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,650గా ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,710 వద్ద కొనసాగుతోంది. ఈరోజు 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.250 పెరగ్గా.. 24 క్యారెట్లపై రూ.270 పెరిగింది. దేశంలోని పలు ప్రధాన నగరాల్లో నేటి బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,800గా ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,860గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.66,650 కాగా.. 24 క్యారెట్ల ధర రూ.72,710గా నమోదైంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.67,200.. 24 క్యారెట్ల ధర రూ.73,310గా ఉంది. బెంగళూరు, కోల్‌కతా, కేరళ, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.66,650 కాగా.. 24 క్యారెట్ల ధర రూ.72,710గా నమోదైంది. నేడు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కిలో వెండిపై ఏకంగా రూ.1500 పెరిగి.. రూ.93,000గా ఉంది. ఈరోజు ఢిల్లీలో కిలో వెండి ధర రూ.93,000 కాగా.. ముంబైలో రూ.93,000గా ఉంది. చెన్నైలో రూ.97,500లుగా నమోదవగా.. అత్యల్పంగా బెంగళూరులో రూ.92,000గా ఉంది. ఇక హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ.97,500లుగా నమోదైంది.

# 'డివిడెండు' లాభాలు కొనసాగొచ్చు




ఈ వారం సూచీలు రాణించే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వానికి రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) నుంచి రికార్డు స్థాయిలో డివిడెండు అందనుండడంతో వచ్చిన సానుకూల వాతావరణానికి తోడు విదేశీ మదుపర్లు త్వరలోనే కొనుగోళ్లు మొదలు పెడతారన్న అంచనాలు ఇందుకు నేపథ్యం. నిఫ్టీ-50 జీవనకాల తాజా గరిష్ఠాలకు చేరినందున కొంత అప్రమత్తత కూడా ఉండొచ్చంటున్నారు. శనివారం వెలువడిన దివీస్ ఫలితాలు, ఈ వారం వెల్లడయ్యే టాటా స్టీల్ (బుధ), అపోలో హాస్పిటల్స్ (గురు) ఫలితాలను గమనించాలి. డెరివేటివ్ కాంట్రాక్టుల గడుబు గురువారం ముగియనున్నందున, ఒడుదొడుకులకు అవకాశం ఉంది. మార్చి త్రైమాసిక, 2023-24 జీడీపీ గణాంకాలు శుక్రవారం వెలువడనున్నాయి. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాకే, విదేశీ పెట్టుబడులపై స్పష్టత వస్తుందనీ భావిస్తున్నారు. వివిధ రంగాలపై విశ్లేషకులు ఏమంటున్నారంటే..సానుకూల దేశీయ, అంతర్జాతీయ సంకేతాల మధ్య లోహ తయారీ సంస్థల షేర్లు రాణించొచ్చు. ఈ రంగ షేర్లను తగ్గినపుడల్లా కొనుగోలు చేయడం మంచిదని ఓ బ్రోకరేజీ చెబుతోంది.సార్వత్రిక ఎన్నికలు చివరి దశకు చేరినా, పెద్దగా వార్తలేమీ లేకపోవడంతో సిమెంటు రంగ షేర్లు ఒక శ్రేణికి లోబడి చలించొచ్చు.వాహన కంపెనీల షేర్లు సానుకూలతను కొనసాగించొచ్చు. బలమైన ఆర్థిక ఫలితాలకు తోడు 2024-25లో విక్రయాలపై సానుకూల అంచనాలు ఇందుకు దోహదం చేయొచ్చు.ఐటీ కంపెనీల షేర్లు ఒక శ్రేణిలోనే ట్రేడవవచ్చు. చాలా వరకు షేర్లు తమ మద్దతు స్థాయిలకు సమీపంలో ఉన్నందున, తక్కువ స్థాయిల నుంచి పుంజుకోవచ్చు.బలహీన సంకేతాల మధ్య ఔషధ రంగ షేర్లు పరిమిత శ్రేణిలో కదలాడొచ్చు. నిఫ్టీ ఫార్మా సూచీ 19,400 నిరోధ స్థాయిని అధిగమిస్తేనే ర్యాలీకి అవకాశం ఉంది.రుతుపవనాల ప్రవేశం, కేంద్ర బడ్జెట్‌పై స్పష్టత వచ్చే వరకు ఎఫ్‌ఎమ్‌సీజీ రంగ కంపెనీల షేర్లు ఒక శ్రేణికే పరిమితం కావొచ్చు.చాలా వరకు యంత్రపరికరాల కంపెనీలు బలమైన ఫలితాలను ప్రకటించడంతో ఈ రంగ షేర్లు లాభాలను కొనసాగించొచ్చు.ఎన్నికల ఫలితాల ముందు ప్రభుత్వ రంగ చమురు కంపెనీల షేర్లు రాణించొచ్చు. కేంద్రం మూలధన వ్యయాలు అధికంగా చేయొచ్చన్న అంచనాలు ఇందుకు దోహదం చేయొచ్చు.టెలికాంలో భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా షేర్లు ఈ వారం రాణించొచ్చు. టాటా కమ్యూనికేషన్స్‌కు రూ.1860 వద్ద నిరోధం ఉంది. అయితే రూ.1850కి తిరిగి రాకపోవచ్చు. నిఫ్టీ బ్యాంక్ సూచీపై విశ్లేషకులు 'బులిష్'గా ఉన్నారు. ముఖ్యంగా ఆర్‌బీఐ రూ.2.11 లక్షల కోట్ల డివిడెండును కేంద్రానికి బదిలీ చేయడానికి సిద్ధం కావడం సానుకూలతలను తెచ్చిపెట్టింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ, ఇండస్‌ఇండ్ బ్యాంక్‌లను పరిశీలించొచ్చు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# శరవేగంగా పుష్ప-2 చిత్రీకరణ

**ప్రత్యేక గీతం నటి కోసం అన్వేషణ**



ఒకవైపు ప్రచార కార్యక్రమాలతోనూ... మరోవైపు చిత్రీకరణతోనూ బిజీ బిజీగా గడుపుతోంది 'పుష్ప2' బృందం. చిత్రీకరణ దాదాపుగా తుది దశకు చేరుకొంది. ప్రస్తుతం పతాక సన్నివేశాల్ని తెరకెక్కించడంపై చిత్రబృందం దృష్టిపెట్టింది. ఈ వారం నుంచి రెండు వారాలుపైగానే పతాక సన్నివేశాల్ని తెరకెక్కిస్తారని సమాచారం. పోరాట ఘట్టాలతోపాటు, కొన్ని టాకీ సన్నివేశాలు ఇందులో ఉంటాయని తెలుస్తోంది. అల్లు అర్జున్ కథానాయకుడిగా... సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. రష్మిక మందన్న కథానాయిక. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. పతాక సన్నివేశాల తర్వాత... ప్రత్యేక గీతం చిత్రీకరణపై దృష్టి పెట్టనుంది చిత్రబృందం. తొలి భాగంలోని 'ఊ అంటావా...' అంటూ సాగే ప్రత్యేకగీతం ఎంతో ఆదరణ పొందింది. అందుకు దీటుగా 'పుష్ప2'లో ప్రత్యేక గీతం ఉండేలా చిత్రబృందం జాగ్రత్తలు తీసుకొంటోంది. అందుకు సంబంధించిన పనులు కూడా మొదలైనట్టు తెలిసింది. అయితే ఇందులో ఆడిపాడే కథానాయిక ఎవరన్నదే ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ తారల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మరి చిత్రబృందం ఎవరిని ఎంపిక చేస్తుందో, ఎవరికి ఆ అవకాశం దక్కుతుందో చూడాలి.

# డిఫరెంట్‌గా పవన్ ఓజి చిత్రం




పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న సినిమాల్లో 'ఒ.జి' ఒకటి. సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. డి.వి.వి.దానయ్య నిర్మాత. చిత్రీకరణ దాదాపు చివరి దశకు చేరుకుంది. ఈ సినిమా గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాల్ని పంచుకున్నారు దర్శకుడు సుజీత్. 'భజే వాయు వేగం' ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఆ చిత్ర కథానాయకుడు కార్తికేయ, దర్శకుడు సుజీత్ కలిసి ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'ఒ.జి' సినిమా ప్రస్తావన రాగా, ఆ సంగతుల్ని పంచుకున్నారు సుజీత్. 'పవన్‌కల్యాణ్ సినిమాల్లో జపనీస్ సినిమాల ప్రభావం చాలా ఉంటుంది. పాటల్లోనూ, ఇతర సన్నివేశాల్లోనూ అది కనిపిస్తూ ఉంటుంది. అవకాశం వస్తే పవన్‌కల్యాణ్‌ని ఆ నేపథ్యంలో చూపించాలనుకున్నా. 'ఒ.జి'తో అది నెరవేరింది. ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్ అనే మాట నుంచే 'ఒ.జి' అనే పేరు పుట్టింది. అయితే సినిమాలో పవన్‌కల్యాణ్ పాత్ర పేరు ఓజాస్ గంభీర. గంభీర ఆయన పేరు, ఓజాస్ అనేది మాస్టర్ పేరు' అని చెప్పుకొచ్చారు సుజీత్. మొదట తనను రీమేక్ సినిమా కోసం పిలిచినట్టు చెప్పారు సుజీత్. 'పవన్‌కల్యాణ్‌తో ఒరిజినల్ కథ చేయడంలో ఉన్న అనుభూతి, కిక్ వేరు. అదృష్టవశాత్తూ ఒక రోజు 'కొత్త కథ ఏదైనా ఉందా?' అని అడిగారు పవన్‌కల్యాణ్. ఇన్ని రోజులు ఎదురు చూసినందుకు ప్రకృతి అలా సహకరించింది. ఒక్క లైన్ చెప్పగానే ఆయన చేయడానికి అంగీకారం తెలిపార'న్నారు సుజీత్. 'ఒ.జి'లో పవన్‌కల్యాణ్ సరసన ప్రియాంక మోహన్ నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హస్మి కీలక పాత్ర పోషిస్తున్నారు.

# ప్రేక్షకుల ముందుకు కల్కి స్పెషల్ బుజ్జి వెహికిల్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్  హీరోగా వస్తున్న లేటెస్ట్ మూవీ కల్కి 2898 ఏడీదర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో దీపికా కదుకొనే హీరోయిన్ గా నటిస్తున్నారు. ఇండియన్ మైథలాజికల్ కాన్సెప్ట్ తో స్కై÷ జానర్ లో వస్తున్న ఈ సినిమాలో ఇండియన్ దిగ్గజ నటులు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ కీ రోల్స్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమా నుండి విడుదలైన పోస్టర్స్. టీజర్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. ఇక ఇటీవల విడుదలైన బుజ్జి వీడియో అయితే నెక్స్ట్ లెవల్ అనే చెప్పాలి. ఈ సినిమా కోసం బుజ్జి పేరుతో ఒక ఫ్యూచరిస్టిక్ కారు డిజైన్ చేశారు మేకర్స్. ప్రస్తుతం ఈ కారు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. చాలా స్టైలిష్ గా ఉన్న ఈ కారు టాక్ అఫ్ ది ఇండియా గా మారింది. ప్రస్తుతం ఎక్కడ చూసిన ఈ కారు గురించే చర్చ నడుస్తోంది. అందుకే ఈ కారును ఆడియన్స్ వద్దకు తీసుకురావాలని ఎ÷-లాన్ చేస్తున్నారట. జూన్ 27న కల్కి విడుదల కానున్న విషయం తెలిసిందే. ప్రమోషన్స్ లో భాగంగా బుజ్జి కారును వాడనున్నారట మేకర్స్. ఇందులో భాగంగా.. భారతదేశంలోని కొన్ని నగరాలకు బుజ్జి ను తీసుకురానున్నారట. అంతేకాదు.. ఆడియన్స్ బుజ్జితో సెల్ఫీలు తీసుకునే అవకాశాన్ని కల్పించనున్నారట. ఆ సమయంలో బుజ్జితో కల్కి టీమ్ కూడా ఉంటారని సమాచారం. దీంతో.. ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.



# పిన్ని మహేశ్వరితో కలసి తమిళనాట ఆలయాల సందర్శన

**తిరుమలతో అనుకోని అనుభూతి అంటున్న జాన్వీ**

ప్రస్తుతం జాన్వీ 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ఈ చిత్రం మే 31న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా జాన్వీ చెన్నైలోని ప్రముఖ ఆలయాన్ని సందర్శించింది. ముఖ్యమైన పనులు మొదలు పెట్టే ముందు జాన్వీ కపూర్ తన తల్లిని తల్చుకుంటూ శ్రీదేవికి ఇష్టమైన ప్రదేశాలకు వెళ్తుంటుందన్న విషయం తెలిసిందే. ఎక్కువగా తిరుమల శ్రీవారిని దర్శించుకుంటుంటుంది. అయితే, ఈ సారి చెన్నైలోని శ్రీదేవికి ఇష్టమైన ఆలయాన్ని సందర్శించింది. తన పిన్ని మహేశ్వరితో కలిసి జాన్వీ ముప్పాత్తనం ఆలయానికి వెళ్లింది. ఈ సందర్భంగా అక్కడ ప్రత్యేక పూజలు చేసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను జాన్వీ కపూర్ ఇన్‌స్టా వేదికగా అభిమానులతో షేర్ చేసుకుంది. 'మొదటిసారి ముప్పాత్తనం ఆలయాన్ని సందర్శించాను. చెన్నైలో అమ్మకు ఎంతో ఇష్టమైన ప్రదేశం' అంటూ ఫొటోలకు క్యాప్షన్ జోడించింది. ఆలయ సందర్శన సందర్భంగా జాన్వీ సంప్రదాయ లంగాఓణీలో మెరిసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్‌గా మారాయి. : శ్రీదేవి కుమార్తె, బాలీవుడ్ హీరోయిన్ జాన్వీకపూర్ (ఏజీనిఠలతి ఐజూనీనీస) తరచు తిరుమల వెళ్తుంటారు. తన సినిమా విడుదలకు ముందు, పుట్టినరోజునాడు, ప్రత్యేక తేదీల్లోనూ ఆమె తిరుమల స్వామి వారిని దర్శించుకుంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జాన్వీ తరచూ అక్కడకు వెళ్లడానికి గల కారణాన్ని తెలిపారు. తన తల్లి మరణించిన తర్వాత చాలా అలవాట్లను మార్చుకున్నట్లు చెప్పారు. అమ్మ ఎప్పుడూ తిరుమల దేవుడి పేరును తలచుకుంటూ ఉండేది. షూటింగ్ గ్యాప్‌లో కూడా నారాయణ, నారాయణ అనుకుంటుండేది. ప్రతి ఏడాది పుట్టినరోజు స్వామి వారిని దర్శించుకునేది. ఆమె చనిపోయిన తర్వాత తన పుట్టినరోజుకి నేను ఆ గుడికి వెళ్లాలని నిర్ణయించుకున్నా. అమ్మ లేకుండా మొదటిసారి తిరుమల వెళ్లినప్పుడు ఎంతో భావోద్వేగానికి గురయ్యాను. అక్కడికి వెళ్లిన ప్రతిసారి ఏదో మానసిక ప్రశాంతత లభిస్తుంది. అందుకే తరచు వెళ్తుంటాను' అని చెప్పారు. శ్రీదేవి తల్లి స్వస్థలం తిరుపతి కావడం గమనార్హం.

# శ్రీవారిని దర్శించుకున్న విశ్వక్ సేన్

కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని టాలీవుడ్ నటుడు విశ్వక్ సేన్ దర్శించుకున్నారు. అతనితో పాటు గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి టీమ్ కూడా స్వామివారిని దర్శించుకుంది. సోమవారం ఉదయం తిరుమల చేరుకున్న విశ్వక్ సేన్, చిత్రయూనిట్ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి టీమ్‌కి అర్చకులు ఆశీర్వాదం అందించి.. స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అంతకుముందు ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. విశ్వక్ సేన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. ఈ చిత్రానికి ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తుండగా.. డీజే టిల్లు ఫేం నేహాశెట్టి (ఔ౹ఠజీ ÷ూఠ౹బిబా) హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. ప్రేక్షకుల వద్ద నుంచి మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇక ఈ సినిమాను మే 31 విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com